TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




బుధవారం జనవరి 28, 2026 | సంపుటి :01 | సంచిక :13 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## బడ్జెట్ హల్వా వేడుక..
## వారికి లాక్-ఇన్



ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుక ను నార్త్ బ్లాక్‌లో (ఆర్థిక శాఖ కార్యాలయం) మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బడ్జెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బడ్జెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4% వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది.

**లాక్-ఇన్‌లో అధికారులు..**

హల్వా వేడుకతో బడ్జెట్ లాక్-ఇన్‌పీరియడ్ ప్రారంభం అవుతుంది.

పేజి 2లో ▶

## అందరికీ అన్నీ తెలియవు..

### ప్రధాని మోదీ పరీక్షాపే చర్చ షార్ట్ వీడియో



2లో

## ప్రధాని మోదీ ఎక్స్ పోస్ట్‌ను వక్రీకరించిన గ్రోక్



2లో

## సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలి..

### గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు



- గవర్నర్‌కు ఫిర్యాదు: సింగరేణిలో జరుగుతున్న బొగ్గు కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి వినతిపత్రం ఇచ్చింది.
- నిధుల దుర్వినియోగం: ఫుట్‌బాల్ ఆట కోసం సింగరేణికి చెందిన రూ.10 కోట్ల నిధులను నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.
- టెండర్లలో అక్రమాలు: ఓబీ టెండర్లలో 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధనను పెట్టి, పారదర్శకతకు పాతరేశారని విమర్శించారు.

2లో

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో

## భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీకి కీలక ఒప్పందం



2లో

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

- అనుమతి లేకుండానే నిర్మాణ పనులు
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా




2లో

## రైతులకు అరకొర సాయం

- సకాలంలో చెల్లించని బోనస్
- ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు పేజి 2లో ▶

## ఎఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ

### ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిష్



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. పేజి 2లో

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

### యువతకు పార్టీలో సముచిత స్థానం

- అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం
- పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్



టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజికన్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం

అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. పేజి 2లో ▶

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం జనవరి 28, 2026

# సంపాదకీయం

## వెనక్కి నడుస్తోన్న కాలచక్రం!

భవిష్యత్తును నూటికినూరుపాళ్లూ ఊహించటం కష్టం! నాయకుల ప్రవర్తనలు, రాజకీయ పరిణామాల విషయంలో అది మరింత నిజం! సమకాలీన పరిస్థితులను ఎంతో సునిశిత పరిశీలనాశక్తితో చూసేవారు కూడా భవిష్యత్తు పరిణామాల్లో కొన్నిటినే అంచనావేయగలరు. జరిగిన చరిత్రను లోతుగా మథించి, జరుగుతోన్న చరిత్రనూ సమగ్రంగా అవగాహన చేసుకుంటున్నప్పటికీ భవిష్యద్దర్శనానికి ఎన్నో పరిమితులు ఉంటాయి. అనుకోని సంఘటనలు, అనూహ్య పరిణామాలు అంచనాలను తారుమారు చేస్తాయి. కానీ కొన్ని పరిస్థితులు కొంతకాలం ఒకే ఒరవడిలో బలంగా కొనసాగుతూ ఉంటే భవిష్యత్తు రూపురేఖలు కాస్త స్పష్టంగానైనా తెలుస్తాయి.

ప్రొఫెసర్ చాల్మర్స్ జాన్సన్ 19 ఏళ్లక్రితం 'నెమిసిస్' (కర్మఫలం) అనే పేరుతో ప్రచురించిన పుస్తకంలో చేసిన విశ్లేషణే ఇందుకు నిదర్శనం. 1945 తర్వాత అమెరికా తన ఆధిపత్య విస్తరణ కోసం చేసిన అనేక అమానవీయ, అప్రజాస్వామ్య నిర్వాకాలకు కర్మఫలితాలను అనుభవిస్తోందనీ, ఒక్కొక్కటిగా అవన్నీ కళ్లముందు రూపుకడుతున్నాయనీ జాన్సన్ విశ్లేషించారు. ఆయన అంతటితో ఆగలేదు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి చివరిరోజులు సమీపిస్తున్నాయని భవిష్యద్దర్శనంలాగా అంచనా వేశారు. ఆయన చేసిన పదునైన సూత్రీకరణలనూ, వ్యాఖ్యలను చూస్తే అవి ఎంతగా ఇప్పటి పరిస్థితులకు సరిపోతాయో స్పష్టంగా తెలుస్తుంది. 'నెమిసిస్' (2007) రాసే నాటికి డోనాల్డ్ ట్రంప్ రాజకీయాల్లో ఒక శక్తిగా మారతారనీ సమీప భవిష్యత్తులో అమెరికా అధ్యక్షుడు అవుతారనీ ఎవరూ భావించలేదు. విచిత్రం ఏమిటంటే 'నెమిసిస్'లో వేసిన అంచనాలన్నిటినీ శక్తివంచన లేకుండా ట్రంప్ నిజసాక్షాత్కారం చేస్తున్నారు.

"ఒక దేశం ప్రజాస్వామ్యంగానో, సామ్రాజ్యంగానో ఉండగలదు. ఏకకాలంలో రెండుగా ఉండలేదు".

"రిపబ్లిక్ వ్యవస్థ ఒకసారి సామ్రాజ్యంగా మారితే.. తిరిగి పూర్వస్థితికి చేరుకోలేని రీతిలో దాని పతనం మొదలవుతుంది".

"అధ్యక్షపదవి అనేది రాజ్యాంగబద్ధంగా ఉండటం కాకుండా సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని స్థాపించే సంస్థగా మారిపోతుంది".

"సామ్రాజ్య ఆధిపత్యం కోసం చేసే ఖర్చులు కేవలం ఆర్థికపరమైనవే కావు, ప్రజాస్వామ్య జవాబుదారీతనం నాశనం కూడా వాటిల్లో భాగమే".

"సామ్రాజ్యాలు తప్పనిసరిగా ప్రతిఘటనను సృష్టిస్తాయి".

"చరిత్ర చెబుతున్న నిజం ఏమిటంటే ఏ సామ్రాజ్యమైనా తన ప్రజల స్వేచ్ఛను నాశనం చేయకుండా ఎక్కువకాలం ఉండలేదు".

నెమిసిస్‌లో చేసిన ఈ సూత్రీకరణల్లో ఇప్పటి పరిస్థితులకు పూర్తిగా పొసగనిది ఒక్కటి కూడా లేదని చెప్పలేం. తీవ్రతలో తేడా ఉండొచ్చు. అన్నీ ఏదోవిధంగా కళ్లముందు కదులుతూనే ఉన్నాయి. సుంకాలపేరుతో దేశాలన్నిటినీ దారెత్తించటానికి తాను తీసుకుంటున్న చర్యలకూ నిర్ణయాలకూ ఆమోదముద్ర వేయకపోతే పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని సుప్రీంకోర్టును ఉద్దేశించి పరోక్షంగా, ప్రత్యక్షంగా ట్రంప్ చేస్తున్న హెచ్చరికలు చూస్తుంటే న్యాయవ్యవస్థ ఎంత ఒత్తిడులకు గురవుతోందో అర్థమవుతోంది. అలాగే చట్టసభల్లో చర్చల్లేకుండా, ఆమోదం లేకుండా డిక్రీలెన్నో జారీ అవుతున్నాయి. విదేశాంగ విధానాలను విమర్శించే వారందరిపై నిఘాలు తీవ్రమయ్యాయి. విశ్వవిద్యాలయాల్లో భావప్రకటనా స్వేచ్ఛపై కట్టడులు పెరిగిపోతున్నాయి. గాజా నరమేధాన్ని విమర్శించే వారందరినీ యూదు వ్యతిరేకులుగా ముద్రవేసి వేధించటమూ ఇంకా ముగియలేదు. ప్రసారమాధ్యమాలపై ఎదురుదాడులూ సాధారణమయ్యాయి. బయటదేశాలపై చూపిస్తున్న సామ్రాజ్యవాద పోకడలతో అంతర్గతంగా ప్రజాస్వామ్యం బలహీనమవుతున్న పరిణామాలకు ఇవన్నీ నిదర్శనాలు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్?--మాగా) మార్చటానికంటూ చేపడుతున్న ప్రతిచర్యా సామ్రాజ్యవాద ధోరణులకు పెద్దపీట వేస్తుంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ నోరెత్తలేని స్థాయికి చేరుకుంటున్నాయి. అంతర్జాతీయ ఒప్పందాల నుంచీ, సంస్థల నుంచీ వైదొలగటమే కాకుండా అవన్నీ అమెరికా ప్రయోజనాలకు అడ్డంకిగా మారాయని పదేపదే విమర్శలు చేయటంతో ప్రపంచమే ఇటీవలకాలంలో ఎరగని రాజకీయ సంక్షోభంలోకి జారుకుంటోంది. 'మాగా' అనేది అసలుసిసలైన జాతీయవాదమనీ దానికి అనుగుణంగా చేపట్టే ఏ చర్యనూ విమర్శించకూడదనే వైఖరి ముదిరిపోతోంది. అందుకే వెనెజువెలాపై దాడినీ ఆ దేశ అధ్యక్షుడి అరెస్టునూ తప్పని చెప్పటానికి అమెరికాలోని ప్రధాన ప్రసార మాధ్యమాలన్నీ సంకోచించాయి. దేశభక్తి, జాతిగొప్ప పేరుతో చరిత్రలో జరిగిన దారుణాలు అన్నీ ఇన్నీ కావు. జాతిగొప్ప పరిరక్షణ పేరుతో అసమ్మతిని అణచివేయవచ్చు. మైనారిటీలను దేశ వ్యతిరేకులుగా ముద్రవేయవచ్చు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) మీడియాతో మాట్లాడారు. "సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా కాదా స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం" అని కేటీఆర్ తెలిపారు.

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

మొదటి పేజీ తరువాయి

మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

## రైతులకు అరకొర సాయం

మొదటి పేజీ తరువాయి

రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు. అరకొరగా బోనస్ వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు.

గడిచిన నాలుగు సీజన్‌లలో బోనస్ చెల్లించిన పరిస్థితులు అరకొరగానే ఉన్నాయి. రైతులంతా ఆశగా బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. క్వింటా సన్న వడ్లకు రూ.500 చొప్పున బోనస్ వస్తే తమకు లాభం జరుగుతుందని సంబుర పడుతుంటే ప్రభుత్వం రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. అసంబద్ధమైన హామీలిచ్చి రైతులను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేమో పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది. ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్దతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.

## ఎఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ

మొదటి పేజీ తరువాయి



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఎఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

## అందరికీ అన్నీ తెలియవు..

మొదటి పేజీ తరువాయి

పరీక్షల సమయంలో విద్యార్థుల్లో భయాందోళన, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రధాని మోదీ 'పరీక్షా పే చర్చ' ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఈ కార్యక్రమానికి సంబంధించిన షార్ట్ వీడియోను మోదీ తన అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో విడుదల చేశారు. ఇందులో పాల్గొనేందుకు 4.5కోట్లకు మందికిపైగా రిజిస్టర్ చేసుకున్నారు. ఈ వీడియోలో మోదీ మాట్లాడుతూ.. 'మీ పద్ధతిని మీరు నమ్మండి. అందరికీ అన్నీ తెలియవు. కానీ ప్రతిఒక్కరికీ ఏదో ఒక విషయంపై అవగాహన ఉంటుంది. పరీక్షలు రాయడం అనేది తప్పనిసరి.' అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మోదీని కొన్ని ప్రశ్నలు అడిగారు. 'లక్ష్యానికి చేరువయ్యేందుకు.. మనం ఎలాంటి వాటిని అలవాటుగా చేసుకోవాలి'. 'ఇందుకు మనకి ప్రేరణ అవసరమా లేక క్రమశిక్షణ'. 'ఆత్మవిశ్వాసం పెరిగేందుకు మీరు ఎలాంటి సలహాలు ఇస్తారు' అని విద్యార్థులు మోదీని ప్రశ్నించారు. ప్రధాని మోదీ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో వీటికి సమాధానం ఇవ్వనున్నారు.

## ప్రధాని మోదీ ఎక్స్ పోస్ట్‌ను వక్రీకరించిన గ్రోక్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విటర్) ఏఐ టూల్ గ్రోక్ పై తాజాగా వివాదం చెలరేగింది. రిపబ్లిక్ డే సందర్భంగా మాల్దీవుల నుంచి వచ్చిన శుభాకాంక్షలకు ప్రధాని మోదీ ఇచ్చిన రిప్లై పోస్టు అర్థాన్నే గ్రోక్ మార్చేసింది. దౌత్యపరమైన సందేశాన్ని వక్రీకరించింది (వీశీఃఱ మీఖశ్రీఃఱజవం ాశీర్). జాతీయ మీడియా కథనాల ప్రకారం..77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు శుభాకాంక్షలు చెప్పారు. దీనిపై మోదీ (గావీ వీశీఃఱ) ధన్యవాదాలు చెప్తూ..ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరుదేశాల్లోని ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని రాసుకొచ్చారు. దివేహి (మాల్దీవులు అధికారిక భాష)లో ఆ పోస్టు పెట్టారు. అయితే గ్రోక్ మోదీ సందేశాన్ని పూర్తిగా మార్చేసింది. పూర్తి భిన్నమైన అర్థంలో ఆంగ్లంలోకి అనువాదం చేసింది. "మాల్దీవుల్లో భారత 77వ స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. అందులో మాల్దీవుల ప్రభుత్వం పాల్గొంది. ఈ ప్రభుత్వం భారత వ్యతిరేక ప్రచారాల్లో పాల్గొంది" అని ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా అనువదించింది. గణతంత్ర దినోత్సవం పదం స్థానంలో స్వాతంత్ర్య దినోత్సవంగా ట్రాన్స్‌లేట్ చేసింది. అందుకే నాడు ఎఫ్-16కు దీటుగా మిగ్-21: వాయుసేన మాజీ చీఫ్ బీఎస్ ధనోవా

ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా ఉన్న ఈ అనువాదం వివాదాస్పదమవుతోంది. ఏఐ (గాతీఱటఱఎఖశ్రీ ×త్వశ్రీశ్రీఱస్త్రవఅఎవ)పై పూర్తిగా ఆధారపడితే ప్రమాదం తప్పదని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ ఫీచర్లన్నీ ప్రయోగదశలోనే ఉన్నాయని సంబంధిత సంస్థలు చెప్తున్నప్పటికీ.. ఇలాంటి సున్నితమైన అంశాలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. కాగా.. మహిళలు, చిన్నారుల అసభ్య చిత్రాలను గ్రోక్ సృష్టిస్తుందంటూ ఇప్పటికే భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఎక్స్.. గ్రోక్‌లో ఫొటోలను ఇబ్బందికరంగా మార్చే అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

## బడ్జెట్ హల్వా వేడుక.. వారికి లాక్-ఇన్

మొదటి పేజీ తరువాయి

అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దు (దీబఃస్త్రవ 2026-27)ను ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీకి కీలక ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ దిశగా కీలక ఒప్పందం కుదిరింది. అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రయర్ సంస్థ మధ్య ఈ ఒప్పందం కుదిరినట్లు పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. పెరుగుతున్న అవసరాల మేరకు ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ చేపట్టనున్నామని చెప్పారు. చిన్న, డొమెస్టిక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లకు మంచి డిమాండ్ ఉందన్నారు.

"దేశీయంగా ఎయిర్ క్రాఫ్ట్‌లను తయారు చేయాలన్న ఆలోచనకు అనుగుణంగా జరుగుతోన్న ప్రయత్నమిది. దానిలో భాగంగానే ఈరోజు కీలక ఎంఓయూ కుదుర్చుకున్నాం. అదాని ఏరోస్పేస్, బ్రెజిలియన్ సంస్థ ఎంబ్రయర్ కలిసి ఎయిర్ క్రాఫ్ట్ తయారీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయనున్నాయి. దీనికి పౌర విమానయాన శాఖ తరఫున పూర్తి సహకారం అందించాం. దేశంలో నిత్యం సుమారు 5 లక్షల మంది విమాన ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో 80 నుంచి 150 సీటర్ సెగ్మెంట్ విమానాలకు డిమాండ్ రోజురోజుకి పెరుగుతుంది. ప్రస్తుతం విమానాలను దిగుమతి చేస్తున్నాం. ఇవి మనమే తయారు చేసుకోగలిగితే మనకి అన్ని విధాలా కలిసి వస్తుంది. ఈ విధానంతో స్థానికంగా మన యువతీ యువకులకు ఇంజినీరింగ్, ఉన్నత నైపుణ్యాలున్న వారికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. వచ్చే నెలలో బ్రెజిల్ అధ్యక్షుడు భారత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీతో జరిగే భేటీలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటారు" అని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరగనున్న 'వింగ్స్ ఇండియా'లో ఎంబ్రయర్ విమానం ప్రదర్శనకి పెట్టాలని సూచించామని, ఈ మేరకు సంస్థ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

మరోవైపు పౌర విమానయాన రంగ మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటి. టైర్ 2, టైర్ 3 నగరాల మధ్య ఎయిర్ కనెక్టివిటీ పెంచడంలో తాజా ఒప్పందం దోహదపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

మొదటి పేజీ తరువాయి

పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ ఆర్ సిఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు , పి ఓ డబ్ల్యు లా ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా సందర్భంగా ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ... జిందాల్ పవర్ ప్లాట్ కు సంబంధించిన యాజమాన్యం తన ఆర్థిక రాజకీయ అండదండలతో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, పంచాయతీ తీర్మానం చేయకుండా దౌర్జన్యంగా పవర్ ప్లాంట్ నిర్మించడం అన్యాయమన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల వాతావరణ కలుషితమై ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలవుతారన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కే సతీష్, పివోడబ్ల్యు నాయకులు శిరీష, రైతు కూలీ సంఘం నాయకులు కే రామలింగేశ్వర రావు, వీరబాబు, నాగరాజు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
బుధవారం జనవరి 28, 2026

# కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు

- గెలిచే సీటును ఓడించే దిశగా నాయకత్వం?
- ఇన్చార్జి అవగాహన రాహిత్యమేన...?



**భారతీయ వెలుగు కూకట్ పల్లి ప్రతినిధి**
వసంతనగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజు రోజుకు ఆందోళనకరంగా మారుతోంది. పార్టీ బలోపేతం లక్ష్యంగా కాకుండా, అంతర్గత పోరును ఉద్దేశపూర్వకంగా పెంచుతున్నట్లుగా నాయకత్వంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆశావాహులను పెంచి పోషించడం మాత్రమే కాకుండా, ఆశలే లేని వారికి కూడా కార్యక్రమాల పేరుతో ఆశలు రేకెత్తించడమే ప్రధాన సమస్యగా మారిందని పార్టీ శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నాయి.

### ఆశావాహుల పెంపకమే సమస్యకు మూలమా

ఒకే డివిజన్‌లో అవసరానికి మించి యాస్పిరెంట్స్‌ను తయారు చేయడం ద్వారా పార్టీ బలం పెరుగుతుందనే భావన నాయకత్వంలో కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీని ఫలితంగా పార్టీ కోసం నిజంగా కష్టపడ్డ సీనియర్ నాయకులు, కార్యకర్తలు నెమ్మదిగా పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని సమాచారం.

కాలనీ కార్యక్రమాల్లో వర్గపోరు
ఒకరి కాలనీలో నిర్వహించే కార్యక్రమాలను వేరే వర్గం ప్రోత్సహించడం, అసలు ఆ కాలనీకి చెందిన నాయకులను పిలవకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాల్లో కాలనీ వాసులకు ముందురోజు సమాచారం కూడా ఇవ్వని పరిస్థితి నెలకొనడం తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. ఇది సహజ రాజకీయ ప్రక్రియ కంటే, అంతర్గత పోరును సృష్టించాలనే ఉద్దేశమేనని కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### కుట్ర రాజకీయాలు -- విభేదాలకు కారణమా

ఒక వర్గం ప్రోగ్రామ్ నిర్వహిస్తే, మరో వర్గం వారు బయటకు వెళ్లిపోవడం, ప్రోగ్రామ్ చేయని వారిని పూర్తిగా పక్కన పెట్టేయడం వంటి పరిణామాలు పార్టీ లోతైన విభేదాలకు నిదర్శనంగా మారాయి. ఇది ఎంతవరకు పార్టీ క్రమశిక్షణకు సరిపోతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### కుల సమీకరణాలపై అనుమానాలు

వసంతనగర్‌లో టికెట్ ఓసీనా, బీసీనా, ఎస్సీనా అన్నది కంటే, ఓసీ కమ్యూనిటీలోని ఒక సామాజిక వర్కర్‌ను లక్ష్యంగా చేసుకుని ఎందుకు ఇంత రచ్చ జరుగుతుందన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. టికెట్ ఇవ్వకుండా అడ్డుకోవడానికే ఈ అంతర్గత కలహాలా లేక గెలిచే సీటును ఓడించాలనే ప్రయత్నమా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

### గెలిచే సీటు ఓడిపోవడానికి నాయకత్వమే కారణమా

పార్టీ శ్రేణుల్లో ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఇదే. రేపు టికెట్ ఎవరికిచ్చినా, ఇప్పటినుంచే వర్గాలు పరస్పరం కొట్టుకుంటే, ఎన్నికల సమయంలో ఐక్యంగా పనిచేయగలరా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే, వసంతనగర్ సీట్ గెలవాల్సిన కాంగ్రెస్ పార్టీనే ఓడిపోయే పరిస్థితిని నాయకత్వమే సృష్టిస్తున్నదా? అనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.



### అసలు పార్టీ ఆలోచన ఏంటి

పార్టీని గెలిపించడమే లక్ష్యమా లేక వ్యక్తిగత సమీకరణాలకే ప్రాధాన్యతా అన్నది స్పష్టంగా తెలియని పరిస్థితి. ఇప్పటికైనా అధిష్టానం స్పందించి, అంతర్గత పోరును అరికట్టి, స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే వసంతనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ భవిష్యత్ మరింత సంక్లిష్టంగా మారే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

ఓసీ సామాజిక వర్గం నుంచి మరో నాయకుడు ఎదగకూడదనే ఉద్దేశంతోనే కొందరు కావాలనే కుట్రలు పన్నుతున్నారని స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఏ డివిజన్‌లో కూడా లేని విధంగా, వసంతనగర్ డివిజన్‌లో ఏకంగా పదిహేన మంది ఆశావాహులను ప్రోత్సహించడం రాజకీయ గందరగోళానికి నిదర్శనంగా మారింది.
నాయకత్వం చూపాల్సిన వారు బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల డివిజన్‌లో అయోమయం నెలకొంది. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఆశావాహులను ఒకరికి ఒకరు ఎదురుగా నిలబెట్టడం దురదృష్టకరం. ఈ విధమైన నాయకత్వం డివిజన్‌ను ఏ దిశగా తీసుకెళ్తుందో
వసంతనగర్ డివిజన్ అభివృద్ధి కావాలంటే, కుట్ర రాజకీయాలను పక్కనబెట్టి, సమన్వయం, సమర్థ నాయకత్వం అవసరం. లేనిపక్షంలో ప్రజలు తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారు. రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ వ్యవహారంపై దృష్టి కేంద్రీకరించి కాంగ్రెస్ లో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలను చర్మ గీతం పాడే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బండి రమేష్ ...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మూసాపేట్ డివిజన్ గూడ్స్ షెడ్ రోడ్డు లో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో లక్ష్మీపేట్ చిన్నారావు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ని ముఖ్యఅధితిగా పాల్గొన్న టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ బండి రమేష్ మాట్లాడుతు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తు ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేసారు.నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టి బలపడడానికి కార్యకర్తలు ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమానికి హాజరుఅవుతానని, రాబోయే కొన్ని రోజులలో జరిగే కార్పొరేషన్ ఎన్నికలకు కూకట్ పల్లి నియోజకవర్గం లోని 15 డివిజన్ల కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ తూము ఎల్లారావు, లక్ష్మయ్య మూసాపేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తూము రజినికాంత్, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, ఓబీసీ రాష్ట ఉపాధ్యక్షులు తూము వినయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కర్క పెంటయ్య, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి...

- యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలి..
- టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఫతేనగర్ డివిజన్ పరిధి ఇందిరాగాంధీ పురంలో కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నేటి యువత క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుక్కల రమేష్ ,గొట్టుముక్కల వెంకటేశ్వరరావు ,వరహాల స్వామి ,నవాబ్, వినయ్, హమీద్ ,నర్సింగ్, అహ్మద్ ఖాన్ ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులతో ముఖాముఖి కార్యక్రమం

## - వికారాబాద్ నూతన సీఐ రఘు కుమార్

**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:27,**
వికారాబాద్ పట్టణ సీఐ వికారాబాద్ మండల సర్పంచులతో ముఖాముఖీ సమావేశం మంగళవారం నిర్వహించారు. గ్రామాలలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, ప్రజలకు



ఇబ్బంది కలిగించే చర్యలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచుల ద్వారా గ్రామ యువతకు, ప్రజలకు తెలియజేయాలని సూచించారు.
గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేర నియంత్రణకు సహాయ పడతాదని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా సహకరించాలని కోరారు. గ్రామాలలో ఉండే క్రైమ్ గురించి సర్పంచులతో ముఖాముఖి చర్చించారు. గ్రామాల అభివృద్ధితోపాటు క్రైమ్ రేట్ తగ్గే విధంగా గొడవలు కాకుండా చూడాలని సర్పంచ్లకు సూచించారు. గ్రామాలలో ఉండే సర్పంచులు చట్ట నిబద్ధతకు కట్టుబడి ఉండేలా అడుగులు వేయాలని తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచుల నుండి పలు సూచనలు తెలుసుకున్నారు. గ్రామాలలో గ్రామ సభలకు కూడా మా పోలీసు సిబ్బందితో పాటు మేము కూడా వస్తామని తెలిపారు. బాల్య వివాహాలు లాంటివి చేయకుండా మీరు చర్యలు తీసుకొని మాకు కూడా తెలియజేయాలని బాల్య వివాహాలని ప్రోత్సహించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్ పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

- ప్రెస్' స్టిక్కర్ నిబంధన తొలగించండి
- మంత్రి ని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు





**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 27:**
మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో
సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.
'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి
అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,
అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు.
ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.


# రాందేవ్రావు హాస్పిటల్ కి అరుదైన పురస్కారం

- తెలంగాణ ఉత్తమ హాస్పిటల్ గా ఎంపిక...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భారత 77 వ గణతంత్ర దినోత్సవన్నీ పురస్కరించుకొని 26 న గవర్నర్ ఎక్సలెన్సీ 2025 ఎట్ హోమ్ కార్యక్రమాన్ని లోక్ భవన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నర్ దంపతులు జిష్ణుదేవ్ వర్మ, సుధాదేవ్ వర్మ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, అధికార పార్టీ కార్యకర్తలతో పాటు బీజేపీ, బి ఆర్ ఎస్,ఐఏఎస్, ఐపీస్, విదేశీ రాయభారులు, స్వతంత్ర సమరయోధులు ఈ కార్యక్రమానికి హాజరై నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాష్ట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, అడలూరి లక్ష్మన్, మాజీ గవర్నర్ బండారు దత్తత్రేయ, ఎంపీ ఈటెల రాజేందర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు కె. కేశవరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎమ్మెల్సీ రమణ, శ్రవణ్, ఎమ్మెల్యే వివేకానంద, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, డీజీపీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ఫిలాంత్రోపీ వైద్య సేవల నిమిత్తము రాందేవ్రావు ఆసుపత్రిని ఎంపిక చేయడం జరిగింది.
దీనిలో ఆరోగ్య శిబిరాలు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం, వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత కంటి శస్త్ర చికిత్సల ద్వారా సేవలశిదించి గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో రాందేవ్రావు ఆసుపత్రి సేవలు మరువలేనివి అన్నారు.
ఈ పురస్కారం 2 లక్షల రూపాయలు నగదు బహుమతి అవార్డు గ్రహీతలకు ప్రశంస పత్రాన్ని లోక్ భవన్ హైదరాబాద్ నందు ఇచ్చి గవర్నర్ గారు సత్కరించారు.
ఈ అవార్డును రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కే. కమలాకర్ అందుకున్నారు.
ఈ కార్యక్రమం నిమిత్తము మంగళవారం నాడు రాందేవ్రావు ఆసుపత్రి మానేజ్మెంట్ అభినందన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగులనందర్నీ అభినందించింది. ఈ అవార్డు ద్వారా రాందేవ్ రావు ఆసుపత్రి బాధ్యత సమాజం లో మరింత పెరిగిందని, రోగులను మరింత జాగర్తగా, భద్రంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి,పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు,రమణ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు, డాక్టర్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం




**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 27:**
నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవాకాశాలు గల మాంటెస్సోరి, ప్రీ -ప్రైమరీ, నర్సరీ టీచర్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. శిక్షణ కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కోర్సులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాల్లోని ఇంటర్ పాస్, డిగ్రీ, పీజీ విద్యార్థినిలు, మహిళలు ఎవరైనా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారులు ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్మెంట్ ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సు, మాంటెస్సోరి టీచర్ ట్రైనింగ్ కోర్సు, నర్సరీ టీచర్ ట్రైనింగ్ మరియు కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ కోర్సులలో ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సంస్థచే సర్టిఫికేట్‌ను అందజేస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మాంటెస్సోరి, ప్రీ-ప్రైమరీ, నర్సరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రైవేట్ ప్రీ-స్కూల్స్, ప్లే స్కూల్స్, ఇంటర్నేషనల్ ప్రీ-స్కూల్స్ లలో మాంటెస్సోరి , ప్రీ-ప్రైమరీ నర్సరీ టీచర్లు గా ఉపాధి అవకాశాలు కలవు. కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రైవేట్ స్కూల్స్ లలో కంప్యూటర్ టీచర్లు గా ఉపాధి అవకాశాలు కలవు. భారతదేశంలో ప్రీ-స్కూల్ ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది, ఎందుకంటే ప్రీ-స్కూల్ విద్యలో పెరుగుతున్న పెట్టుబడి మరియు ఆవిష్కరణల కారణంగా, 2030 నాటికి 2 మిలియన్ల ప్రీ-స్కూల్ ఉద్యోగాలు అంచనా వేయబడ్డాయి. నాణ్యమైన విద్య, సాంకేతిక ఏకీకరణ మరియు ఫ్రాంచైజ్ నమూనాలు ఈ వృద్ధికి కీలకమైనవి, ముఖ్యంగా ప్రధాన నగరాలు, జిల్లాలు మరియు ప్రధాన పట్టణాలలో కూడా మహిళలకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయిఆసక్తి గల అభ్యర్థులు ఇఇ.అఔఅశీఅఖ్రీంఎఅశ్రీశ్రీఖఝఉఎవఎఎ .అఅ లో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక



## పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో స్కూల్ విద్యార్థులకు ఉచిత బ్యాగులు అందజేత

**భారతీయ వెలుగు జనవరి 27 సంస్థాన్ నారాయణపురం**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో నేషనల్ అవార్డు గ్రహీత గజం నర్మదా నరేందర్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంఈఓ గోలి శ్రీనివాసులు స్కూల్ హెడ్మాస్టర్ ఎల్లయ్య. గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ. మర్రి మహేందర్ రెడ్డి. నోముల మాధవరెడ్డి. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగికి ఘన సన్మానం



**గజ్వేల్ జనవరి 27, భారతీయ వెలుగు**

ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం తాను పనిచేసిన సంస్థకు తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందించాలని డిపో మేనేజర్ పవన్ కుమార్ కోరారు

స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తూ పదవి విరమణ చేపట్టిన సిద్దిపేట జిల్లా కుకూనూరుపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి సాదుపల్లి నర్సింలును గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో పరిధిలో ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ కుమార్ ఆయన శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ

సాదుపల్లి నర్సింలు 26 సంవత్సరాలు సర్వీస్ లో ఎటువంటి రిమార్కు లేకుండా క్రమశిక్షణ నిబద్ధతతో తన విధులు నిర్వహించారని కొనసాగారు. ప్రతి ఒక్కరూ నర్సింలు ను ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : డి.విజయ్ రామ్ రెడ్డి

**శ్రీరాంనగర్ బిలో బస్తీ పర్యటన -- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దృష్టికి సమస్యలు**



**గాజులరామారం, జనవరి 27 భారతీయ వెలుగు**

125 డివిజన్ గాజులరామారం పరిధిలోని శ్రీరాంనగర్ బి బస్తీలో బీఆర్ఎస్ పార్టీ 125 డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి బస్తీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా డి.విజయ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కి ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లి, సత్వరమే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు మాజిద్, మధుబాబు, భాస్కర్ రెడ్డి, బస్తీ వాసులు తదితరులు పాల్గొని తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. బస్తీలో మౌలిక వసతుల కల్పనకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## టి జి డి సి ఎ తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఎక్స్ బ్రాంచ్



**- డీప్యూటీ కలెక్టర్ల క్యాలండర్ ఆవిష్కరణ**

**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:27,**

డిప్యూటీ కలెక్టర్స్ అసైసియేషన్ 2026 డైరి ని మంగళవారం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుధీర్, డిఆర్ఓ మంగీ లాల్, ఆర్డిఓ వాసుచంద్ర, డిఆర్డిఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి రాజా రత్నం, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, తదితరులు ఈ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రములో పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా సమ్మె

**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే కి సమ్మె నోటీస్..**



**భారతీయ వెలుగు**

శేరిలింగంపల్లి పిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే కి సమ్మె నోటీసును సిఐటీయు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్, సి ఐ టి యు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కే కృష్ణ ఏఐటియూసీ నాయకులు జె. శ్రీనివాస్, ఎస్ కొండలయ్య, బి నారాయణ పాల్గొన్నారు

## విద్యార్థి ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే క్యాలెండర్

**- యుఎస్ఎఫ్ఐ 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను ఆవిష్కరించిన జీడిమెట్ల సీఐ మల్లేష్**

**జీడిమెట్ల, జనవరి 27: భారతీయ వెలుగు**

యునైటెడ్ స్టూడెంట్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (యుఎస్ఎఫ్ఐ) 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను జీడిమెట్ల సీఐ మల్లేష్ మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థి సంఘాలు నిరంతర పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్యాలెండర్ విద్యార్థులు, విద్యావంతులు, మేధావులను ప్రభావితం చేసే విధంగా రూపొందించబడిందని ప్రశంసించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటాలు చేసిన మహనీయులను స్మరించుకునేలా ఈ క్యాలెండర్ ఉందని కొనియాడారు. విద్యార్థుల పక్షాన ఎప్పటికప్పుడు ఉద్యమాలు సాగించాల్సిన బాధ్యత విద్యార్థి సంఘాలదేనని స్పష్టం చేశారు. మారుతున్న సామాజిక-రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను చైతన్యపర్చడంలో



విద్యార్థి సంఘాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు సీఐ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. మొత్తం విద్యావ్యవస్థను కార్పొరేట్ శక్తులు తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. దీనిపై ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువచ్చి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్?లో ఉన్న స్కాలర్?షిప్?లు, ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, ఈ ఏడాదైనా కొత్త ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని కోరారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థి ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ధర్మ భాయ్, ఖుషి తదితర యుఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.**
**- నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు**





**భారతీయ వెలుగు: హైదరాబాద్, వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:27**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి స్నేహ మెహర, స్థానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, తాండూర్, వికారాబాద్, కోడంగల్ , పరిగి మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది. ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు, నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం)

(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)

నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)

(సాయంత్రం 5.00 గంటల వరకు)

నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 శనివారం ఉదయం 11.00 గంటల నుండి చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ: 31.01.2026 శనివారం పరిశీలన పూర్తయిన వెంటనే

అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 ఆదివారం, సాయంత్రం 5.00 గంటల వరకు

అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 సోమవారం సాయంత్రం 5.00 గంటలకు ముందు నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల వరకు

తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 మంగళవారం మధ్యాహ్నం 3- గంటల తర్వాత పోలింగ్ తేదీ:11.02.2026 బుధవారం

ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు

రీ-పోల్ ఉండినట్లయితే: 12.02.2026 గురువారం ఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 శుక్రవారం, ఉదయం 8.00 గంటల నుండి ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాల ను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక సిపిఐ ని గెలిపించండి..

» జిల్లాలో రిజర్వాయర్లలో నా నీటిని జిల్లా రైతాంగానికి విడుదల చేయాలి..
» మంద పవన్ సిపిఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట



**గజ్వేల్ జనవరి 27,భారతీయ వెలుగు**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు అయినటువంటి సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,జిల్లాలో బలమున్న చోట్ల సిపిఐ పార్టీ అభ్యర్థులను బరిలో ఉంటామని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.. మంగళవారం రోజున గజ్వేల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో బరిలో ఉంచుతున్నామని,ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడే,ప్రశ్నించే గొంతుకలు అయిన సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు..ప్రజలలో నిరంతరం తిరుగుతూ, ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తుందని అన్నారు..అదేవిధంగా రోజుకు రోజుకు పట్టణ ప్రాంతాల్లో బీజేపీ పార్టీ బలపడడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని మతతత్వ శక్తులను ఓడగొట్టాలంటే కాంగ్రెస్, సీపీఐ పార్టీ ఎన్నికల్లో కలిసి పనిచేస్తామన్నారు..జిల్లా లోని మున్సిపాలిటీ ల అభివృద్ధి కోసం సీపీఐ పార్టీగా నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు..సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు అడుగు అంటి పోవడం వల్ల బావులలో నీళ్ల లేక జిల్లా లోని రైతులు ఇబ్బందులు పడుతున్నారని,పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని,జిల్లా లో ఉన్న మల్లన్నసాగర్,రంగనాయక సాగర్ ప్రాజెక్టు లో నిలువ ఉన్న నీటిని రైతాంగానికి నీటిని అందించాలని,రైతుల బాధలను ప్రభుత్వం తీర్చాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సిద్దిపేట్ జిల్లా సిపిఐ పార్టీకార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి శివలింగ కృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశంమండల సహాయ కార్యదర్శి కొండకింది పోచయ్య పార్టీ నాయకులు కొండి రాజంచింత శీను రామచంద్రం సార్ స్వర్గం రాములు నాయకులు కొండి రాజ్యం పోతుల శంకరయ్య రుద్రారం బిక్షపతి శివలింగ నారాయణ రుద్రారం కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల సేవలు చిరస్మరణీయం.. అనుముల రాజశేఖర్

**- కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన. రాజశేఖర్**

**కుషాయిగూడ కాప్రా ప్రతినిధి జనవరి 27 భారతీయ వెలుగు**





భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రముఖ సంఘ సేవకులు అనుముల రాజశేఖర్ పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కుషాయిగూడ రెయిన్బో టైలర్ షాప్ సమీపాన ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా అనుముల రాజశేఖర్ విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగ అమల్లోకి వచ్చిన ఈరోజు ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిన రోజే కాదు బాధ్యతలు కూడా గుర్తు చేసిన గొప్ప రోజు అని ఆయన పేర్కొన్నారు దేశ సమగ్రత ఐక్యత, సమానత్వం న్యాయం అనే విలువలే మన రాజ్యాంగానికి పునాది అని దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు అనేకమంది మహానుభావుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరిస్తూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ శ్రీనివాస్ ప్రభాకర్ డాక్టర్ అనిల్ కుమార్, రాకేష్ ,ఆనంద్, ధన్ రాజ్, ప్రసాద్,ఉపేందర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఆశ్రమానికి మహత్తర చేయూత

**– సేవా భావానికి చిరస్థాయిగా నిలిచిన వీరం స్రవంతి కుటుంబం**
**– సమాజంలో నిరాధార బాలబాలికల భవితకు బాటలు వేస్తూ, మానవత్వానికి అద్దం పట్టే సేవా కార్యక్రమం**





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 27**
జమ్మికుంట పట్టణంలో వెలుగులోకి వచ్చింది. వీణవంక మండల కేంద్రానికి చెందిన వీరం స్రవంతి, జేఎన్ టీయూ మంథని ఇంజినీరింగ్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు.
ఈ క్రమంలో జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన వీరం స్రవంతి, ఆశ్రమంలో నివసిస్తున్న బాలబాలికల అవసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడి చిన్నారుల జీవన పరిస్థితులు, అవసరాలను గమనించిన అనంతరం, వారిలో చిరునవ్వులు నింపాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు.
ఆశ్రమంలో రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడేలా పదివేల రూపాయల విలువైన కిరాణా సామగ్రిని సాయి ఆశ్రమానికి అందజేసి తన సేవా మనసును చాటుకున్నారు. ఈ సహాయం వల్ల ఆశ్రమంలోని పిల్లలకు కొంతకాలం ఆహార సమస్య ఉండదని నిర్వాహకులు తెలిపారు.
అంతేకాకుండా, ఆశ్రమంలో విద్యనభ్యసిస్తున్న బాలికల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక తరగతి గదుల సమీపంలో బాలికల కోసం మూత్రశాల నిర్మాణానికి కూడా పూర్తిస్థాయి సహకారం అందిస్తామని అంగీకారం తెలపడం ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకువచ్చింది. ఇది ఆశ్రమంలోని బాలికల ఆరోగ్యం, భద్రత పరంగా కీలక ముందడుగుగా భావిస్తున్నారు.
ఈ సేవా కార్యక్రమంలో వీరం స్రవంతి తల్లిదండ్రులు వీరం నారాయణ, వీరం విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కుటుంబమంతా కలిసి చేసిన ఈ సేవ స్థానికంగా మంచి స్పందన పొందింది.
ఈ సందర్భంగా సాయి ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ,
"విద్యతో పాటు సేవా భావాన్ని పిల్లలకు నేర్పుతున్న వీరం స్రవంతి కుటుంబం సమాజానికి నిజమైన ఆదర్శం. ఆశ్రమ అభివృద్ధికి వారి సహకారం అమూల్యమైనది. పేరెంట్స్ కమిటీ తరపున వీరం స్రవంతి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు.
ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, సమాజంలోని అనాథ బాలబాలికలకు మెరుగైన భవిష్యత్తు అందేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆశ్రమ నిర్వాహకులు కోరారు. వీరం స్రవంతి కుటుంబం చేసిన ఈ సేవా కార్యక్రమం, మానవత్వం ఇంకా బతికే ఉందని మరోసారి నిరూపించిందని స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# కీర్తిశేషులు వెన్నవరం వెంకట్రెడ్డి జ్ఞాపకార్థం వెల్దుర్తిలో మరణించినవారి సౌకర్త్యాల కోసం వైకుంఠ రథాన్ని గ్రామపంచాయతీకి బహుకరించిన

**– తనయుడు వెన్నవరం యశోద శ్రీనివాస్ రెడ్డి**






**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 27**
మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన వెన్నవరం యశోద శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు వెన్నవరం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థముగా వెన్నన్నవరంవెంకట్రెడ్డి జ్ఞాపకార్థం వారి తనయుడు వెన్నవరం యశోదశ్రీనివాస్ రెడ్డి దంపతులు వెల్దుర్తి గ్రామపంచాయతీకి వైకుంఠ రథం బహుకరించడం జరిగిందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లాలోనే నర్సాపూర్ నియోజకవర్గంలోని అతి పెద్ద మండలమైన వెల్దుర్తి మండల కేంద్రంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం దహనసంస్కారాలకు తీసుకువెళ్లే సందర్భాలలో వారికి జరుగుతున్న ఇబ్బందులు గ్రహించి ప్రజల సౌకర్యార్థం తన తండ్రి జ్ఞాపకార్థంగా వైకుంఠ రథం ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం బ్రతికున్నప్పుడు ఆస్తులు కాదు ఆత్మీయులను కూడా సంపాదించుకోవాలని శరీరం మనస్సు ఆత్మ ఈ మూడింటితో నిర్మితమైన వారే మనిషి అని బలమే జీవనం బలహీనతే అని మనం పుట్టినప్పుడు ఏమి తెచ్చుకునేది లేదని వెళ్లేటప్పుడు ఏమి తీసుకొని ది ఏమి లేదనిమనం మనుషులం పుట్టినం పుట్టిన మానవ జన్మకు తగిన విధంగా ఉండి అందరితో కలిసి మెలిసి ఆప్యాయతకంగా కలుపుగోలుగా ఉండి మమత మహాకారాలతో ఎవరికి వారు చేసే సహాయం మే పుణ్యం అని నేటి సమాజంలో బ్రతకడమే ఎంతో కష్ట భారంగా బ్రతుకుతున్న మానవ సహజీవులు మరణాలు చెందినప్పుడు వారిని కాటికి తీసుకువెళ్లాలంటే కూడా తీసుకువెళ్లలేని పరిస్థితులు ఉన్నటువంటి సందర్భాలలో సందర్భాలు ఎన్నో ఉన్నాయని తానుఅర్థం చేసుకుని గతంలో ప్రేమ ఆప్యాయతలు ఉన్న మానవులు పరాయి మనిషి చనిపోయాడు అంటే కాటికి చేరేంతవరకు శవ యాత్రలో పాల్గొన్నటువంటి వారు ఎటువంటి బంధుత్వం లేకున్నా బంధుమిత్రులతో కలిసి చనిపోయిన వారి శవాన్ని పూడ్చేంతవరకు శవయాత్రలో పాల్గొని అన్ని కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాతనే వెళ్లే వారిని వారు తెలియజేశారుజరగనున్న కాలానుసరం బట్టి మరణించిన వ్యక్తి శవాన్ని పూడ్చి పెట్టకముందే ఎవరి దారి వారే వెళు తున్నారు కనీసం ఇంటి నుండి శవాన్ని శవయాత్ర ద్వారా తీసుకువెళ్లే విధంగా ఉండకపోవడంతో తాను గ్రహించి వైకుంఠ రతాన్ని వెల్దుర్తి గ్రామపంచాయతీకి బహుకరించడం జరిగిందని ఇకనైనా చనిపోయిన వ్యక్తి వైకుంఠ రథం పైతీసుకువెళ్లి శవయాత్రల లోపాల్గొని చనిపోయిన వ్యక్తిని దహన కార్యక్రమాన్ని పూర్తి చేసేంతవరకు అయినా ఉండాలని తన మనోభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోవెల్దుర్తి మండల కేంద్ర గ్రామ ప్రజలు వైకుంఠ రత దాత వెన్నవరం యశోద శ్రీనివాస్ రెడ్డి వెల్దుర్తి గ్రామపంచాయతీకి వైకుంఠ రథాన్ని బహుకరించిన సందర్భంగా వెల్దుర్తి గ్రామ ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్ ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్ ఈవో బలరాం రెడ్డి కోదండ కృష్ణ గౌడ్ జగ్గా అశోక్ గౌడ్ శాకారం శ్రీనివాస్ గౌడ్ శేఖర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది గ్రామ యువకులు పాల్గొన్నారు..

# మృతుడి కుటుంబానికి 20,000/- ఆర్థిక సహకారం అందజేసిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి



**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 27**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె సాయిలు తండ్రి రామయ్య గత 15 రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన ఈ విషాద ఘటన గ్రామ ప్రజలను కలచివేసింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మృతుడి కుటుంబ పరిస్థితిని గమనించిన వివిధ గ్రామాలకు చెందిన దాతలు మానవత్వంతో స్పందించారు.
ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దాతల సహకారంతో మొత్తం 20,000/- (ఇరువై వేల రూపాయలు) సమీకరించగా, ఈ మొత్తాన్ని మృతుడి కుటుంబానికి అందజేయడం జరిగింది.
తేది 27-01-2026 (మంగళవారం) నాడు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు తమ బృంద సభ్యులతో కలిసి మృతుడి కుమారుడు కర్రె ప్రేమ్ సాయి యాదవ్ కు ఈ ఆర్థిక సహకారాన్ని అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమ్మ ఫౌండేషన్ లక్ష్యం కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమేనని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,
డాక్టర్ మల్లారెడ్డి (దేశాయిపల్లి),
కాంగ్రెస్ నాయకులు దూలం సమ్మయ్య గౌడ్,
రాయణవేణి చంద్రయ్య ముదిరాజు,
గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్,
రాయణవేణి సతీష్ ముదిరాజ్, నిమ్మల శ్రీనివాస్ ముదిరాజ్,
కుటుంబ సభ్యులు ప్రేమ్ సాయి, కర్రె నర్సయ్య (హోంగార్డు)
మరియు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొని మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.
గ్రామంలో సేవా భావంతో అమ్మ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను పలువురు ప్రశంసిస్తూ, ఇలాంటి మానవతా కార్యక్రమాలు మరెందరో దాతలకు ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

# చంపాపేట్ డివిజన్ లో టీఎంఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల హక్కులపై డిమాండ్



**రంగారెడ్డి జిల్లా:చంపాపేట్ డివిజన్, 27 జనవరి.**
చంపాపేట్ డివిజన్:తెలంగాణ మున్సిపల్ సంఘం (టీఎంఎస్) ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షుడు చిత్రం సురేష్ పాల్గొని మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ మున్సిపల్ కార్మికుల హక్కులు సరైన స్థాయిలో పరిరక్షణకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ కార్మికులు మృతి చెందితే ప్రభుత్వం తూతూ మంత్రంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అలాకాకుండా విధి నిర్వహణలో మరణించిన ప్రతి మున్సిపల్ కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే కారుణ్య పథకం ద్వారా కుటుంబ సభ్యులకు వెంటనే ఉద్యోగ కల్పన చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ కల్పన విషయంలో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నిలిపివేయాలని, ఎలాంటి కాలయాపన చేయరాదని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు బెల్లూరి మాణిక్ ప్రభు రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైకన్ శరత్ బాబు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి యంజల్ కుమార్, బైగళ్ల లక్ష్మమ్మ, వెంకటేష్, రాజు, కమలమ్మ, దేవమ్మ, నీలమ్మ, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 27:**
గోదావరిఖని కాకతీయ నగర్ హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదినం సందర్భంగా కాకతీయ నగర్ దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తా నుండి బాబా చందల్ పల్లకితో ప్రధాన చౌరస్తా నుండి రీగల్ సుమార్ట్, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, తిరుమల్ నగర్ మీదుగా కాకతీయ నగర్ దర్బార్ వరకు ఊరేగింపుగా కుల మతాలకు అతీతంగా కోలాటాలని డ్యాన్సులతో దర్బార్ వరకు వెళ్లి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదిన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. బుధవారం కాకతీయ నగర్ బాబా మందిరంలో కూల్ (పుణ్యవచనం) భజన కార్యక్రమం నిర్వహించి బాబా కేకును కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

# బహుజన్ సమాజ్ పార్టీ 78 యేండ్ల బహుజనుల గోస కరపత్రం అవిష్కరణ



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 27:**
బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటి అధ్వర్యంలో రాష్ట్ర కమిటి అదేశాల మేరకు 78 యేండ్ల బహుజనుల గోస కరపత్రాన్ని అవిష్కరించారు. మున్సిపాలిటి, కార్పోరేషన్ ఏన్నికల షెడ్యులు ప్రకటించన సందర్బంగా బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లాలో రామగుండం కార్పొరేషన్, మంతిని మున్సిపాలిటీ, సుల్తానాబాద్ మున్సిపాలిటీ, పెద్దపల్లి మున్సిపాలిటీ అన్ని స్థానలల్లో పోటికి సిద్దంగా ఉందని, ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, ఇంచార్జ్ పేగ నరేష్, జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య, ఉపాధ్యక్షులు నర్ల గొపాల్ యాదవ్, జిల్లా ఈ.సి. బొంకురి రమేష్, జిల్లా మహిళ కన్వినర్ కాంపెల్లి అనిత, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య, ఇంచార్జ్ జింక ఉదయ్, పెద్దపల్లి నియెజకవర్గ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద పాల్గోన్నారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు - వంచ శ్రీనివాసరెడ్డి




**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 27**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మానవ వనరులు ఐటి , విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తు 11 ఉమ్మడి జిల్లాలలో 226 రోజులు 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి చరిత్రలో నిలిచిపోయిన నారా లోకేష్ గొప్ప నాయకుడు అయ్యారనీ,పాదయాత్ర సక్సెస్ చేయాలని యువకులు ముందుకు రావడం , పాదయాత్రలో గ్రామాల సమస్యలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందనీ రాష్ట్ర ప్రజల కోసం, పార్టీ కోసం కుప్పం నుంచి పాదయాత్ర గళం- మహాగళం పాదయాత్ర చేసి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్ దశా దిశా మార్చిన నాయకుడు నారా లోకేష్ అని వంచ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, యువత కోసం నారా లోకేష్ పడుతున్న తపనను ప్రపంచ దేశాలు అభినందిస్తున్నాయి అన్నారు.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖజలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

## నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్–ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్–ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# మేడారంలో ముందస్తు మొక్కులు

## పక్షం రోజులుగా లక్షల్లో భక్తులు రాక

మేడారం వనదేవతలు సమ్మక్క– సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మహా జాతరకు ముందుగా మొక్కులు చెల్లించుకున్నారు. ఎత్తుబంగారం(బెల్లం), పూలు, పండ్లు, చీరె, సారె, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. యాట మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి, కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు. ఇప్పటికే లక్షల్లో వచ్చి దర్శించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాలతో వనదేవతల గద్దెలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో మేడారం పరిసరాలన్నీ కిటకిటలాడాయి. గత పక్షం రోజులుగా లక్షల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు, పోలీసులు అంచనాలు వేశారు. మేడారం వనదేవతలను దర్శించుకోవడానికి ముందస్తుగా తరలివస్తున్న భక్తులకు దేవాదాయ శాఖ అధికారులు 24గంటలపాటు సమ్మక్క– సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు దేవతల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేశారు. పగలు భక్తుల రద్దీ అధికంగా ఉంటున్న నేపథ్యంలో గద్దెల గేట్లకు తాళాలు వేస్తున్నారు. రాత్రిళ్లు మాత్రం భక్తుల తాకిడి తక్కువగా ఉంటుండడంతో గేట్లు తీసి నేరుగా తల్లుల గద్దెలను దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

# ఈయేడు 600 హుండీల ఏర్పాటు

## డిజిటల్ చెల్లింపులకు సైతం అవకాశం

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులు వేసే కానుకల కోసం ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గద్దెలను ఆధునీకరించారు. గద్దెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం డేది. ఈసారి డిజిటల్ పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగదు రూపంలో ఫోన్ ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది.

మేడారం జాతర అంటే బంగారం (బెల్లం). జాతర వచ్చిందంటే బెల్లం కొనుగోళ్లు జోరుగా సాగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరితే నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకోవడం ఆనవాయితీ. తులాభారం వేసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. భక్తులు నిలువెత్తు బంగారం చెల్లిస్తామన్న మొక్కును చెల్లించుకుంటున్నారు కానీ అదిపూర్తిగా బెల్లం రూపంలో కాదు. భక్తు లు ఇది వరకటిలా తమ బరువును బట్టి తూగే బెల్లాన్ని మొత్తంగా కొనడంలేదు. మొత్తం బరు వులో తూగే బెల్లంలో ఒకటింట మూడో వంతు బెల్లం కొని మిగతా మొత్తాన్ని ఆ విలువ మేర కు నగదు రూపంలో హుండీలో వేస్తున్నారు. దీని వల్ల బెల్లాన్ని గద్దెల వరకు మోసుకు వెళ్లే శ్రమ తగ్గడమే కాకుండా అంత బెల్లాన్ని పంచిపెట్టడంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలుగుతున్నాయి. మరికొందరు భక్తులు బెల్లం బదులు చెక్కెర కొనుగోలు చేస్తున్నారు.

# మేడారం కోసం మీడియా ఉత్సాహం

## దేశవిదేశాల నుంచి ఫోటోగ్రాఫర్లు, విలేకర్లు రాక

మేడారం జాతరలో మీడియా మేనేజ్‌మెంట్ అనేది అత్యంత ప్రధానమైనది, కీలకమైనది, సంక్లిష్టమైనది. అయితే సాంకేతికత పెరిగిన కారణంగా మీడియా కవరేజ్ చాలా సులువుగా మారింది. ఒక్క సెల్‌ఫోన్‌తో ప్రపంచ వ్యాప్తంగా సమాచారన్ని చేరవేసే అవకాశం రావడంతో జాతరలో ప్రత్యేకతలను విలేకరులు ఎప్పటికప్పుడు తమ కార్యాలయాలకు చేరవేస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పోటీపడి జాతరను కవర్ చేయడం చూస్తున్నాం. ఈ జాతర జరిగే నాలుగు ర ఓజులే కాకుండా నెల ముందునుంచి తరవాత ఓ పక్షం రోజుల వరకు నిరంతరం ప్రతి సూక్ష్మ అంశాన్ని ప్రజలకు తెలియజేస్తుంటారు. ఈ జాతర కవరేజీకి డీపీఆర్వో కార్యాలయం నుంచే దాదాపు వెయ్యి మీడియా పాస్‌లు జారీచేయడం, దానికితోడు మరో రెండు వందలకు పైగా దేశ, విదేశీ జర్నలిస్టులు కవరేజీ చేసేందుకు చేస్తారు. జాతరపై అధ్యయనం చేసేందుకు, జాతర అంశాలను తమ కెమెరాల్లో బంధించేందుకు ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు కూడా వస్తారు. గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సంప్రదాయాలను తమ కథనాలతో పాటు, ఫోటోల ద్వారా అందించేందుకు ఉత్సాహం చూపుతారు.

# ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

## చెల్పూర్ లో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 27**

హుజురాబాద్ మండల పరిధిలోని చెల్పూర్ గ్రామంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో చేపట్టిన పేరు మార్పు, నూతన మార్గదర్శకాలు, నిబంధనల మార్పులపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును హరించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపట్టారు.





ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కరీంనగర్ టీపీసీసీ అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, టీపీసీసీ అబ్జర్వర్ మహమ్మద్ గౌస్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథులుగా హాజరై నిరసనకు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధిహామీ పథకం పేదల జీవితాలకు భరోసా కల్పించే ఏకైక పథకమని, అలాంటి పథకాన్ని పేరు మార్పులు, మార్గదర్శకాల పేరుతో నిర్వీర్యం చేయడం బీజేపీ ప్రభుత్వపు పేద వ్యతిరేక విధానాలకు నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఒక్క సంక్షేమ పథకాన్నైనా తీసుకురాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను క్రమంగా రద్దు చేయడం లేదా నిర్వీర్యం చేయడం తప్ప బీజేపీ చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులే పేద కుటుంబాలకు జీవనాధారమని, ఈ పథకాన్ని కుదించటం ద్వారా పేదలను నిరుద్యోగులుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ స్థాయిలో పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, పథకాన్ని పూర్తిస్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధిహామీ పథకం కొనసాగింపునకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.

ఈ కార్యక్రమంలో
చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి -- రఘు,
ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్ గౌడ్,
వార్డు సభ్యులు,
వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ పత్తి అనిత -- కృష్ణారెడ్డి,
సింగపూర్ గ్రామ సర్పంచ్ కలవల సంపత్,
మాందాడిపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల విజయ -- కుమారస్వామి,
తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి -- రవీందర్ రెడ్డి,
అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ ఇమ్మడి దయాకర్,
కనుకులగిద్ద గ్రామ సర్పంచ్ మొలుగు – సంధ్యారాణి సంపత్,
కాట్రపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ హైమ -- భిక్షపతి,
భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్,
హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్,
జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య,
మండల అధ్యక్షురాలు పుల్ల రాధ,
బ్లాక్ కాంగ్రెస్ నాయకురాలు ఆలేటి సుశీల,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరేళ్ల మహేందర్ గౌడ్,
గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గన్ను అశోక్,
యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు నాగమణి
తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.

గ్రామీణ పేదల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఉపాధిహామీ పథకం రక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని నాయకులు స్పష్టం చేశారు.

# మంథని మున్సిపల్ గెలుపు ను కేసీఆర్ కు గిఫ్ట్ గా ఇయ్యాలే

- బలంగా ఉన్నా ప్రయత్నం చేయకుంటే ఫలితం రాదు
- బాధ్యతాయుతంగా పని చేసి విజయం సాధించుకోవాలి
- మున్సిపల్ ఎన్నికల భీఆర్ఎస్ సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి








మన పోటీ చేసే వార్డులు, ప్రాంతాల్లో ఎంత అనుకూలత ఉన్నా ఓటరు ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించాలని తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమం,మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మంథని మున్సిపల్ ఎన్నికల భీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని నాయకులకు, పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వం ఉందన్నారు. తాను బీఆర్ ఎస్ పార్టీలోకి వచ్చిన నాటి నుంచి అనేక ఎన్నికలు చూశానని, ఎక్కడకు వెళ్లినా గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కోసం బలంగా పని చేసి అధికారంలోకి రావాలనే కోరిక పార్టీ శ్రేణుల్లోకన్పించిందన్నారు.అధికారంలో లేకపోయినా రెండేళ్లకాలంలో అధికార పార్టీ ఎంత ఒత్తిడి తెచ్చినా గ్రామస్థాయిలో ఒక్కరు కూడా పార్టీని వీడకపోవడమే పార్టీకి ఉన్న బలమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందనే ప్రజల్లో ఏర్పడిన నమ్మకం నాయకులకు అర్థం అవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి పదేళ్లు బీఆర్ ఎస్ ప్రభుత్వం పాలించిన తీరు, మళ్లీ బీఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాల వ్యత్యాసాన్ని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. ఈనాడు ప్రజల మనసులో ఉన్నదాన్ని నిజం చేయాలంటే బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పార్టీశ్రేణులు క్రమశిక్షణతో సమిష్టిగా పనిచేసి గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం జరిగిందని, రాబోయే మున్సిపల్ ఎంపీటీసీ జెడ్పీటీసీలను అదే తరహాలో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలే కీలకమని, ఇక్కడ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రమంలో అనేక ఒత్తిడికి గురయ్యే అవకాశాలు ఉంటాయని, ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తలొగ్గవద్దని, దేనికి భయపడవద్దన్నారు. ఇప్పటికే పదమూడు వార్డుస్థానాల్లో ఐదు, ఆరు మనకే వస్తుందని చెబుతున్నారని, కానీ మరింత బలంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్ గా పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి తప్పితే గతంలో, ప్రస్తుత రెండేళ్లలో మంథని అభివృద్ధికి నోచుకోలేదని బయట కొందరు తనతో చెప్పారని ఆయన గుర్తు చేశారు. ప్రలోభాలు, అసత్యప్రచారాలతో శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గెలిచే అవకాశం వచ్చిందన్నారన్నారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో రాష్ట్రం మొత్తానికి ఎంత అభివృద్ధి చేసిండో ఆ ధైర్యన్ని నింపుకుని ముందుకు సాగాలన్నారు ముఖ్యంగా ప్రతి కార్యకర్త సమయపాలన పాటించాలని, సమయం వృధా చేస్తే ఫలితం దక్కదనే విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర నాయకత్వం కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు సంఘటితంగా గెలుపుకోసం ఎదురుచూస్తాండ్లని, మంథని మున్సిపల్ గెలుపు పత్రాన్ని వారికి గిఫ్ట్ ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆన్లైన్ బెట్టింగ్ తో చనిపోయిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన జేఏసీ నాయకులు

**భారతీయ వెలుగు – భీమదేవరపల్లి:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన సుంచు రామ్ చరణ్(23) ఆన్లైన్ బెట్టింగులో డబ్బులు పోడగొట్టుకొని ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జేఏసీ, డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర నాయకులు వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. బాధతో రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ దేగల సారయ్య మాట్లాడుతూ భవిష్యత్తు ఉన్న యువకుడు సుంచు రామ్ చరణ్ ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోవడం వలన చనిపోవడం బాధాకరమన్నారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ ఆటలు ఆడి డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. ఆన్లైన్ బెట్టింగ్. డ్రగ్స్ సేవిస్తూ యువత తమ జీవితాలను పాడు చేసుకోవద్దు అన్నారు. మంచి సమాజం కోసం యువత ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరస్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు.డ్రగ్స్ ను అరికట్టడంలో ప్రభుత్వం చొరవ చూపుతూ ఉక్కు పాదం మోపాలన్నారు. కోడలు, కొడుకు గతంలోనే అనారోగ్యంతో చనిపోవడం తో పాటు ఇటీవల ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకున్న మనవడిని కోల్పోయిన సుంచు మధురమ్మ ను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ, డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర నాయకులు గాండ్ల పద్మ, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాట్ల వెంకటస్వామి, వేముల జగదీష్, దస్తరి ఉమామహేశ్వర్, రేణికుంట్ల బిక్షపతి, వార్డు సభ్యులు సుంచు చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం డైరెక్టర్ సుంచు రాంబాబు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లిలో మీడియా సమావేశం నిర్వహించిన

» మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 27**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం కొరుకుపల్లి గ్రామంలో మంగళవారం నాడు మీడియా సమావేశాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ గారి పేరు తోలగించడాన్ని ఖండిస్తూ బుధవారం ఉదయం 10:00 గంటలకు కొర్విపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ గారు, మంత్రులు, ఎమ్మెల్యేలు,నాయకులు ముఖముఖిగా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు.







20 సంవత్సరాల క్రితం, పార్లమెంట్ లో సమ్మతితో ఎంజిఎన్ఆర్ఇజి ఎ చట్టని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆమోదించరని గుర్తుచేశారు. అది ఎంతో విప్లవాత్మకమైన అడుగు. దాని ప్రయోజనాలు కోట్లాది గ్రామీణ కుటుంబాలకు చేరాయిని ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు, దోపిడీకి గురైన వారు, అత్యంత పేద ప్రజలకు ఇది జీవనాధారంగా మారిందాని అన్నారు. ఎంజి ఎన్ఆర్ఇ జిఎపథకాన్ని కాపాడుతూ, కార్మికుల హక్కులు, ఉపాధి భద్రత కోసం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ఈ పోరాటానికి ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారుఈనిరసనకార్యక్రమాని రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఎంపీటీసీలు, బ్లాక్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు కార్మికులు కర్షకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వేసవి కార్యాచరణపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష..

హైదరాబాద్ జనవరి 27 భారతీయ వెలుగు

జలమండలి వేసవి కార్యాచరణపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమీక్ష సమావేశానికి ఈడీ మయాంక్ మిట్టల్ తో పాటు డైరెక్టర్ లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో ఇప్పటివరకు మంజూరు చేసిన వాటర్ సప్లై, సీవరేజ్ పనులు, ఇంకుడు గుంతలు, డీ-సిల్టింగ్ పనులు, ట్యాంకర్ డెలివరీ తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.




**మార్చి నాటికి పనులు పూర్తి..**

ఎండీ మాట్లాడుతూ.. వేసవి కార్యాచరణ అమలుకోసం మొత్తం 12 సర్కిల్ లకు ఒక్కొక్క సర్కిల్ కి ఒక సీజీఎంను అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించామని అన్నారు. వీరు ఇప్పటివరకు మంజూరు చేసిన మంచినీరు, సీవరేజ్ పనులను మార్చి 31 నాటికి పూర్తి చేసేలాగా యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని వారికి సూచించారు.

పనులు చేపట్టేటప్పుడు భద్రత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులు చేపట్టేలా చూసుకోవాలని అన్నారు. పనులు పూర్తిచేసిన అనంతరం వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. తవ్వకాలకు చేపట్టిన రోడ్డు పునరుద్ధరణ పనులను ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రోడ్డు పునరుద్దరణ పనులు త్వరగా పూర్తిచేసి నగరవాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు.

**18 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలి...**

రానున్న 90 రోజుల్లో ఓఆర్ ఆర్ పరిధిలో 18 వేల ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలాగా.. ఒక్కో నోడల్ ఆఫీసర్ 2 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించి అనుమతులు పొందాలని సూచించారు.

జలమండలి పరిధిలో 200 గజాల ప్రతి ఇంట్లో ఇంకుడు గుశీత అవసరమని.. 300 గజాల పైనున్న ప్రతీ ప్రాంగణంలో ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మాణం చేసుకోవాలని ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ నుండి ఓఆర్ఆర్ వరకు భూగర్భ జలాలు పెంచే లక్ష్యంగా ప్రతి నోడల్ ఆఫీసర్ శక్తివంతన లేకుండా పని చేయాలని కోరారు. అలాగే, కొత్త కనెక్షన్ల కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలించి.. మంజూరు చేసే సమయంలో ఇంకుడు గుంత తప్పనిసరి నిర్మించేలాగా రెవెన్యూ నియమాలను మార్పు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.

**డీ-సిల్టింగ్ డ్రైవ్..**

రానున్న 4 నెలల్లో జలమండలిలోని పరిధిలోని సీవరేజ్ లైన్ లైన్ లను.. అన్నీ మ్యాన్ హోళ్లను డీ-సిల్టింగ్ చేయాలని అధికారులకు లక్ష్యంగా నిర్దేశించారు. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిన 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ మే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మే చివరి నాటికి అన్ని సివరేజ్ లైన్లు, మ్యాన్ హోళ్ళు డీ సిల్టింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

2024 అక్టోబర్ 2 నుండి డీ సిల్టింగ్ పనులు చేపట్టి.. ఈ రోజు నాటికి నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 48,887 ప్రాంతాల్లో 6,285 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్, 4.87 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 20 నుంచి 30 శాతానికి తగ్గాయి.

**24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ...**

రానున్న వేసవిలో 24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ చేసేలాగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఫిల్లింగ్ స్టేషన్ లు, ఫిల్లింగ్ పాయింట్ లను అదనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డిమాండ్ ను తట్టుకునేందుకు వీలుగా .. అవసరమైతే అదనపు ట్యాంకర్ లను సమకూర్చుకోవాలని ఆదేశించారు. ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లో నీరు సరఫరా చేయాలని అధికారుల్ని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ సీజీఎంలు, జీఎంలు జీఎంలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం : ఎమ్మెల్యే టీఆర్ఆర్

**రూ.7.50 కోట్లతో నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి భూమి పూజ**

పరిగి పట్టణంలో రూ.7 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకులు,అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మున్సిపల్ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు, వసతులు అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన పరిపాలన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంలో అన్ని విభాగాల కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఒకే చోట మెరుగైన సేవలు అందించే



విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్,డి సి సి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్



వెంకటయ్య, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి. ఎజాస్, నాయకులు ఘనేముని శ్రీనివాస్, జగన్ సెట్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రగడ్డ పల్లి జగన్ , రామకృష్ణారెడ్డి,రవికాంత్ రెడ్డి ,షో యాబ్,యూసుఫ్,ఉప్పరి శివకుమార్, బుర్కాని బాలకృష్ణ, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ రహిత, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలన,

చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కోసం గ్రామ ఉప సర్పంచ్ సత్య గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సభ్యులతో కలిసి స్థలం సేకరణ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ పొలంపల్లి గ్రామ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కు అనుకూలమైన స్థలం బాగుంటుందని వారు అన్నారు, దీనికి గ్రామస్తులు అంగీకారం తెలపడంతో,విగ్రహ



ఏర్పాటుకు పూర్తిగా తానే ఖర్చు ఆ మహనీయుని కోసం భరిస్తానని ఉపసర్పంచ్ సత్య గౌడ్ హామీ ఇచ్చారు, అందుకు అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు దళిత సంఘాలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ మైలారం రాజు, మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ టప్ప దుర్గయ్య, టప్ప భాస్కర్,టప్ప భానుచందర్, కొండి లక్ష్మణ్,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొండి మహేష్,కొండి సాయి, కొండి బాలకృష్ణ, కొండి బాల్ నర్సింలు, కొండి రవి,టప్ప స్వామి, కొండి రాము, టప్ప నవీన్, టప్పా మధు, కొండి ప్రదీప్, యాట శివ, సిహెచ్ నర్సింలు, సిహెచ్ కృష్ణ, చిన్న బోయిన శ్రీనివాస్, పులిమామిడి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పూడమ్మ తల్లిఅమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న గౌరవ్ రెస్టారెంట్ ఎజ్జిపరపు శ్రీనివాసరావు

విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల గ్రామం వద్ద వెలిసిన శ్రీశ్రీశ్రీ పూడమ్మ అమ్మవారి ని తన రెండవ కుమారుడైన యువరాజ్ గౌరవ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారికి కోడి, మేకపోతును బలి ఇచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎజ్జపరుపు శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా



ఆనందంగా ఉందని, అమ్మవారిని దర్శించుకోవడం వలన కోరిన కోరికలు తీరుతాయని భక్తుల యొక్క నమ్మకం అని తెలియజేశారు. శ్రీశ్రీశ్రీ పూడమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు, ఈ యొక్క కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం కార్యదర్శి తట్రాజ్ రాజారావు, మరియు కుటుంబ సభ్యులు, గౌరవ్ రెస్టారెంట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు



## షాద్‌నగర్ మార్కెట్ కమిటీ అధికారి శ్రీనివాస్‌కు ‘ఉత్తమ సేవా’ పురస్కారం

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ





77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) సమర్థవంతంగా అమలు చేసినందుకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 6.70 కోట్ల మార్కెట్ ఫీజు వసూలు చేసి లక్ష్యాన్ని అధిగమించారు. షాద్‌నగర్ పరిధిలోని 6 మండలాల రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మద్దతు ధర కల్పించారు. సుమారు 22,200 మంది రైతులు సిసిఐ కేంద్రాల ద్వారా పత్తిని అమ్ముకునేలా పక్కా ఏర్పాట్లు చేశారు.

గత ఐదేళ్లలో మార్కెట్ కమిటీలో కోట్లాది రూపాయలతో షెడ్లు, సిసి రోడ్లు, షట్టర్లు నిర్మించి రైతులకు మెరుగైన వసతులు కల్పించారు."కలెక్టర్ గారి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉంది. ప్రభుత్వ అనుమతులు రాగానే మార్కెట్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాము."

## కాకతీయ హిల్స్ అక్రమ 4 సీవరేజ్ కనెక్షన్ లు కట్

**మరో 4 అపార్ట్ మెంట్ వాసులకు నోటీసులు**

హైదరాబాద్ జనవరి 27 భారతీయ వెలుగు

జలమండలి నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న 4 అపార్ట్మెంట్ సీవరేజ్ కనెక్షన్ ను అధికారులు తొలగించారు. మరో 4 భవన యజమానులకు నోటీసులు అందించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-15 పరిధి కాకతీయ హిల్స్ కొంత మంది అపార్ట్మెంట్ యజమానులు.. అనుమతి లేకుండానే సీవరేజ్ పైపు లైన్ కనెక్షన్ తీసుకున్నారు. దీంతో పాటు వాటినుంచి నుంచి వచ్చే అధిక సీవరేజ్ వల్ల మెయిన్ రోడ్ పై తరచూ సీవరేజ్ ఓవర్ ఫ్లో అయ్యేది. ఇటీవల స్థానిక అధికారులు పర్యటించిన సమయంలో ఈ విషయం బయటపడటంతో.. ఎండీ ఆదేశాల మేరకు ఈ రోజు 4 అపార్ట్మెంట్ సీవరేజ్ పైపు లైన్ కనెక్షన్ ను తొలగించిన అధికారులు , మరో 4 భవన యజమానులకు నోటీసులు అందించారు. అక్రమంగా నల్లా, సీవరేజ్ కనెక్షన్లు కలిగి ఉన్న వాళ్లు వాటిని క్రమబద్ధీకరించుకోవాలని ఎండీ అశోక్ రెడ్డి వినియోగదారుల్ని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆసుపత్రులు, హోటళ్లు, బేకరీలు, మాల్స్, తదితర వాణిజ్య, బహుళ అంతస్తు భవన సముదాయాల నిర్వాహకులు తప్పని సరిగా సిల్ట్ చాంబర్లు ఏర్పాటు చేసుకోవాలని పునరుద్ఘాటించారు. జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా, సీవరేజ్ పైపు లైన్ కనెక్షన్లు తీసుకుంటే.. క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా, సీవరేజ్ కనెక్షన్లు గుర్తిస్తే.. జలమండలి విజిలెన్స్ బృందానికి 9989998100, 9989987135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వగలరు.



## రిజిస్ట్రేషన్ ఆఫీస్ ను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదు

**జగ్గారెడ్డి**

హైదరాబాద్ జనవరి 27 భారతీయ వెలుగు

సంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీస్, సంగారెడ్డి రిజిస్ట్రేషన్ ఆఫీస్ ను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేద ని ఆగ్రహం వ్యక్తం చేశారు .. ఇంటి గ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరు తో పఠాన్ చెరు నియోజకవర్గం కర్ధనూర్ కు తరలించేందుకు అధికారుల నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తున్నఅని కావాలంటే పఠాన్ చెరు సబ్ రిజస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్ చెరు కు తీసుకుపొండ ని నేను జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో మాట్లాడేవరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్ద ని అన్నారు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది నా సూచన... హెచ్చరికఅని



# దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి -- జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నేడు జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళు తున్నామని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజల మద్దతు సంపాదించాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణం 11వ వార్డులో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన: ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





దేవరకొండ పట్టణం 11వ వార్డులో నివసిస్తున్న హసీనాబేగం, ఫరూక్ మహమ్మద్ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ.పేదలకు సొంత ఇల్లు నిర్మించిలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక నిరుపేద కుటుంబాల కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హుడైన పేదవారికి ఇల్లు అందే వరకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయనే దానికి ఇందిరమ్మ ఇళ్లే ప్రత్యక్ష ఉదాహరణ అని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో కూడా దేవరకొండ నియోజకవర్గంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ సామాజిక బాధ్యత వారి శిఖరాగ్ర సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖకు 'హ్యుమానిటేరియన్ ఎక్సెన్స్ అవార్డు'ను అందజేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.




నేడు గిరిజన భవన్-భద్రాచలం నందు కార్పోరేట్ సామాజిక బాధ్యత వారి శిఖరాగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో సౌత్ ఇండియాలో అతి పెద్దదైన సిఎస్ఆర్ సమ్మిట్ యొక్క న్యాయ నిర్ణేతల కమిటీ వారు "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖ" వారి యొక్క సామాజిక సేవలను గుర్తించి 'హ్యుమానిటేరియన్ ఎక్సెన్స్' అవార్డుకు ఎంపిక చేసింది. ఈ ఆవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం సంస్థ వారికి అందజేసినారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖ గిరిజన సంక్షేమం, మారుమూల గ్రామాలలో ఆరోగ్య పరిస్థితుల మెరుగుదల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. అంధత్వ నివారణ కొరకు 2400 మందికి కంటి ఆపరేషన్లు, 2500 మందికి కంటి అద్దాలు సమకూర్చుట, రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేయుట, ఐఆర్ సిఎస్ హాస్పిటల్ స్థాపించి దాదాపు 90 మందికి పుట్టుకతో వచ్చు రక్తహీనత, సికిల్సెల్ & తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు దాదాపు నెలకు ఒకసారి రక్తం ఎక్కించి, కావలసిన మందులు సమకూర్చడం, మారుమూల గిరిజన గ్రామాలలో 95 వైద్యశిబిరాలు నిర్వహించుట, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు నిర్వహించుట, సికిల్సెల్ & తలసేమియా వ్యాధి నిర్ధారించుట మొదలగు కార్యక్రమాల నిర్వహణను గుర్తించి ఈ 'హ్యుమానిటేరియన్ ఎక్సలెన్స్' అవార్డుకు ఎంపిక చేసినారు.

ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి.పాటిల్ గారి మార్గదర్శకాలు, సహకారం, పర్యవేక్షణ ద్వారా నిర్వహించగలిగామని, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్ గారి సహాయ సహకారం, శ్రీ ఎ. శ్రీరాములు జనరల్ సెక్రటరీ ఐఆర్సిఎస్ రాష్ట్రశాఖ వారి ప్రోత్సాహం, డాజి, రవిబాబు డిసీహెచ్ఎస్ వారి సహకారం, ఐటిసి బిపిఎల్ వారి సహకారం మరియు ఐటిసి బిపిఎల్ సంస్థ వారు సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందించడం, వలన ఈ కార్యక్రమాలు నిర్వహించగలిగామని డా౹౹ ఎస్.ఎల్.కాంతారావు ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ వారికి ధన్యవాదాలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డా౹౹ఎస్.ఎల్. కాంతారావు-ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్, వై.సూర్యనారాయణ, జి, రాజారెడ్డి, డా౹౹ వి.కామేశ్వరరావు, డా౹౹భాను ప్రసాద్, లయన్ ఎ. జగదీష్, పాతాల దుర్గా ప్రసాద్, డా౹౹ఎపి, రాజశేఖర్, డా౹౹జి.వి.వి. సుదర్శన్రావు, లయన్ పల్లంటి దేశప్ప, లయన్ తిప్పిన సిద్దులు, లయన్ గోళ్ళ భూపతిరావు, లయన్ చావా లక్ష్మీనారాయణ, లయన్ రొటేరియన్ ఎ. అబ్రహం, జి.సుధాకర్రావు, జి. సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ క్యాంపులో మిస్ఫైర్.. ఇద్దరు జవాన్లకు గాయాలు

వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్పీఎఫ్ క్యాంపులో మంగళవారం ఒక ప్రమాదం చోటుచేసుకుంది. క్యాంపులో ఉన్న కొత్త రకం యుజిబి ఎల్ (ఖ+దీూ) గన్ను శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా మిస్ఫైర్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లకు వీపు, భుజం, నడుము భాగాల్లో గాయాలయ్యాయి. వెంటనే సహచర జవాన్లు అప్రమత్తమై వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత, మరింత మెరుగైన చికిత్స కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. గాయపడిన జవాన్ల స్థితి స్థిరంగా ఉందని తెలుస్తోంది. ఘటనపై సీఆర్పీఎఫ్ అధికారులు విచారణ చేపట్టారు. మిస్ఫైర్ ఎలా జరిగింది, ఆయుధాల శుభ్రపరచడంలో జాగ్రత్తలు తీసుకున్నారా అనే అంశాలపై దృష్టి సారించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికార వర్గాలు తెలిపాయి.

# ఎన్ ఎఫ్ డి పి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం సర్టిఫికెట్ ప్రతి ఒక మత్స్యకారునికి తప్పనిసరి

**- డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు బాల్ చందర్**



నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఆఫీసులో సమావేశమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ డిజిటల్ ప్లాట్ ఫామ్ సర్టిఫికెట్ తప్పనిసరి తీసుకోవాలి, అని దేశంలోని మత్స్యకారులందరూ ఈ యొక్క సర్టిఫికెట్ పొందాలి అని కేంద్ర మత్స్యశాఖ మంత్రి తెలియజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ నరసింహారావు. మరియు జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మరియు జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్. క్యాసారపు వెంకటయ్య. అజ్జమౌని నరసింహ. భీమనమోని వెంకటయ్య. బొమ్మ సాని సత్యం. ఆవుల ఈశ్వర్. పిట్టల నరేష్. మంజుల రాములు. బంగారయ్య. పిలుపు మేరకు మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మీయొక్క సొసైటీలో ఉన్న ప్రతి ఒక్క 18 సంవత్సరాలు నిండిన సభ్యునికి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం సర్టిఫికెట్లు తీసుకొని ప్రతి ఒక్క సభ్యునికి ఇప్పించే బాధ్యత అధ్యక్షుల పైన ఉన్నది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే లోన్స్,స్కీమ్స్ ఇన్సూరెన్స్, ప్రతి దానికి కూడా ఈ యొక్క సర్టిఫికెట్ ఉంటేనే అన్నిటికీ అర్హత ఉంటుంది కనుక ఈ యొక్క సర్టిఫికెట్ జిల్లాలో ప్రతి ఒక్క మత్స్యకారుడు మీకు దగ్గరలో ఉన్న సిఎస్సి సెంటర్లో పొందగలరు అని తెలియజేయడం జరిగింది

# విజయవాడలో అఖిల భారత కోలి సమాజ్ సమావేశం

**ముది రాజులు (కోలి) కులస్తులకు విద్య, ఆర్థిక ప్రగతికి ప్రభుత్వ సహకారం అవసరం -- రోటం భూపతి**





విజయవాడలో సోమవారం అఖిల భారత కోలి సమాజ్ సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దుడుం రెడ్డి బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా కోలి సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కోలి సమాజ్ అధ్యక్షులు లయన్ కె. హనుమంత్ రావ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా కోలి సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లో ముది రాజులు (కోలి) కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యను అభ్యసించి ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం ముది రాజులు బీసీ--డి వర్గంలో ఉన్నారని, వారిని బీసీ--ఏ వర్గంలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు. ఈ మార్పుతో కులస్తులకు విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలలో మరింత మేలు జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, కోశాధికారి అశోక్ రాందాస్, పీఆర్ఓ సబ్బ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# వల్భాపూర్ యువతకు రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**రిలయన్స్ బయో ఎనర్జీ అధికారికి వల్భాపూర్ గ్రామ పంచాయతీ నుండి వినతి**


గ్రామ పంచాయతి కార్యాలయము, వల్భాపూర్.

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నిరుద్యోగ,యువతి,యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థకు సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేశారు.సూరారం గ్రామ పరిధిలో నిర్మాణం పూర్తి చేసుకున్న రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థలో, వల్భాపూర్ గ్రామానికి చెందిన అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామ పంచాయతీ ప్రతినిధులు కోరారు. గ్రామ యువతకు ఉపాధి కల్పిస్తే నిరుద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక పరిశ్రమలు గ్రామ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామ పరిధిలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా సంస్థ యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబాల అనిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తిలో 'సమ్మక్క సారలమ్మ' జాతర ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్



మంగళవారం నాడు రేకుర్తిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్.
ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈవో మరియు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం జనవరి 28, 2026

# కుటుంబ జీవితానికి శ్రీరామ రక్ష మధ్యవర్తిత్వ కేంద్రం



మహబూబాబాద్ జిల్లా లో
సమాజానికి పునాది వంటి కుటుంబంలో తలెత్తే చిన్న చిన్న వివాదాలను సున్నితమైనవిగా గుర్తించి వాటిని మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా పరిష్కరించినట్లయితే బాంధవ్యాలు నిలబడతాయని మహబూబాబాద్ మధ్యవర్తిత్వ కేంద్ర న్యాయవాదు లు నిరూపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా మధ్యవర్తిత్వ కేంద్రంలో కేసుల పరిష్కార ప్రక్రియ జోరందుకుంది. దీనిలో భాగంగా నే మంగళవారం మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా భార్యాభర్తలు కలుసుకొని కేసును విరమించుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ పట్టణానికి చెందిన బానోతు వెన్నెల వివాహము డోర్నకల్ కు చెందిన బానోతు నందు తో ఏప్రిల్ 2024న జరిగింది. వారికి 2025 లో ఒక బాబు జన్మించాడు అయితే ఇరువురికి మనస్పర్ధల కారణంగా దాంపత్య వివాదం కోర్టుకెక్కింది. వివాదంలోని సున్నితత్వాన్ని గమనించిన సీనియర్ సివిల్ జడ్జి కేసును మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించారు. మధ్యవర్తిత్వ కేంద్రంలోని శిక్షణ పొందిన న్యాయవాది ఇరుపక్షాలతో విడివిడిగాను జంటగాను పలు దఫాలుగా మధ్యవర్తిత్వం నిర్వహించారు ఫలితంగా భార్యాభర్తలు కలిసి ఉండటానికి అంగీకరించారు. తమ భార్యాభర్తల కుటుంబ వ్యవహారంలో ఇరుపెద్దల జోక్యం ఉండకూడదని భార్యాభర్తలు నిర్ణయించుకున్నారు. దీనితో మధ్యవర్తిత్వ కేంద్రం రాజీ ఒప్పంద పత్రాన్ని తయారు చేసి మధ్యవర్తి/న్యాయవాది బి. శ్రీనివాస్ ఇరపక్షాల న్యాయవాదులు కృష్ణారెడ్డి మరియు సుమన్ ల సమక్షంలో విరుపక్షాలకి అందించారు. సీనియర్ న్యాయవాది మరియు మధ్యవర్తి వై చిన మల్లా రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గడువు పొడిగించాలి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి డిమాండ్ చేసినారు





స్థలం: హుజూర్నగర్
హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రం అయిన హుజూర్నగర్‌లో ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయం. ఇది పేద ప్రజలు, కార్మికులు సాగించిన సుదీర్ఘ పోరాటాలకు లభించిన విజయం.ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకునే చివరి తేదీని 22 జనవరి 2026గా నిర్ణయించినప్పటికీ, చాలా మంది పేద ప్రజలు ఇంకా దరఖాస్తు చేసుకోలేక పోయారని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. పండుగల కారణంగా, అలాగే కొంతమంది ఊర్లకు వెళ్లిన కారణంగా దరఖాస్తు ప్రక్రియ పూర్తిచేయలేకపోయారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి 10, 2026 వరకు పొడిగించాలని, ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చొరవ తీసుకుని ఎంఆర్వో గారికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.అలాగే, సుదీర్ఘ పోరాటం ఫలితంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చొరవతో ఎండోమెంట్ భూమిపై దేవస్థానం పరికల రామస్వామి గుట్ట వద్ద పేద ప్రజలకు ఇండ్ల స్థలాన్ని సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సేవలను పేద ప్రజలు, కార్మికులు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు.కావున, హుజూర్నగర్ పట్టణంలోని చెరువు కట్టలు రోడ్ల ఇరువైపులా ఇండ్లు తొలగించిన పేద ప్రజలు కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని ఫిబ్రవరి 10 వరకు దరఖాస్తులు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు ఎంకన్న, రామయ్య, నాగేశ్వరరావు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం:



**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో
ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహబూబాబాద్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్ వారి సహకారంతో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బస్ స్టాండ్ పరిసరాల్లో ప్రయాణికుల భద్రతను పెంపొందించేందుకు మరియు నేరాలను నియంత్రించేందుకు, ప్రధాన ప్రవేశ/నిష్క్రమణ ద్వారాలు, మరియు ప్లాట్‌ఫారమ్‌లపై ఆధునిక సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశామని. ఇవి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, నేరస్థులను వేగంగా గుర్తించడంలో పోలీస్ శాఖకు సహాయపడతాయని, మహిళలు, వృద్ధుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ సభ్యులను ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అభినందించారు.
హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల సహకారంతో 8 కెమెరాల ఏర్పాటు: టౌన్ పోలీసులు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాలద్వారా స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖకు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన హౌసింగ్ బోర్డు కమిటీ పెద్దలను, సభ్యులను మరియు కాలనీవాసులను ఇన్స్పెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డితో పాటు ఎస్ఐ లు సిహెచ్ . అరుణ్ కుమార్, టీ. ప్రశాంత్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివమ్మా కాలనీ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీ తొంబై శాతం పైనే అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యాయని, కొత్తమేర పెండింగ్ లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలియచేసారు. డ్రైనేజీ మ్యాన్ హోల్ లోపల ప్లాస్టిగ్ లేక నిరంతరం పుడుకుపోయి జామ్ అవుతున్న సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా మ్యాన్ హోల్స్ అన్నింటికీ లోపలవైపు సిమెంట్ ప్లాస్టింగ్ చేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, కె.నరసింహులు, మన్యం, ఆది నారాయణ, గిరి, రాఘవేంద్ర, కృష్ణ, శ్రీను, బి.నరసింహ, రమేష్, సురేష్, సుధాకర్, సత్తయ్య, రమేష్, రవీందర్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి ఉ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

చొప్పదండి పట్టణ కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలో అర్హులైన 168 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాలను మున్సిపల్ కమిషనర్ గారి ఆద్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.



**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధితఅధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలుకల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.

# అకస్మికంగా మరణించిన గుర్రం కళ్యాణ్ గారు..




**గుర్రం కళ్యాణ్ పాడే మోసిన గంధంపల్లి - కొత్తపేట సర్పంచ్ గారు...**

మహబూబాబాద్ జిల్లా
బయ్యారం మండలం గంధంపల్లి – కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు గుర్రం కళ్యాణ్ అకస్మికంగా మరణించారు. గత కొద్దిరోజులుగా హైదరాబాద్ యశోద హాస్పటల్లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న గంధంపల్లి– కొత్తపేట సర్పంచి భూక్య ప్రవీణ్ నాయక్ వారి పార్థివదేవారికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రం కళ్యాణ్ ఎంతో మంచి వ్యక్తిని, చిన్న పెద్ద అనే తేడా లేకుండా గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యేకతలు సంపాదించారని, ఇలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం జరిగిన వారి అంతక్రియలలో గుర్రం కళ్యాణ్ పాడే మోశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి ఘన నివాళులు



**ఎల్కతుర్తి మండలం బిజెపి నాయకులు నివాళులు అర్పించారు**

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ గ్రామ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం పట్ల బీజేపీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బీజేపీ రాష్ట్ర బీసీ మోర్చా కార్యదర్శి ఎర్రగోల్ల శ్రీనివాస్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రజాసేవలో రాజేశ్వర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ టీ జి ఎల్ ఏ 711 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా కమిటీ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను మహబూబాబాద్ జిల్లా డి ఐ ఈ ఓ సి.హెచ్ మదర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. డి ఐ ఈ ఓ మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని ..ఇంటర్ విద్యా బలోపేతం చెయ్యాలని..అన్నారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు పొక్కుల సదానందం డెక్ మెంబర్ కుమార్, టిగ్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కే నయింపాషా టీ.జీ.వో నాయకులు డి.పి.గణేష్ , లైబ్రరీ నాయకులు శ్రీ హలు నాయక్ , టి జి ఎల్ ఏ రాష్ట్ర నాయకులు మల్లయ్య, జిల్లా అధ్యక్షులు. నెలకుర్తి. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కందికొండ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వీరస్వామి, కిరణ్ జాయింట్ సెక్రటరీ నాగారపు.సురేందర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ అప్పారావు, సాహిద్ నవీన్, ఉప్పలయ్య
ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

- ప్రెస్' స్టిక్కర్ నిబంధన తొలగించండి
- మంత్రి ని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 27**
మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి

అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,
అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి: కల్వకుంట్ల కవిత

- అధికారం ఉన్నా లేకున్నా సేవ చేయాలన్న తపన ఉండాలి
- నేటి రాజకీయాల్లో యువత సరైన మార్గం ఎంచుకోవాలి





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 27**
నేటి యువత రాజకీయాల్లోకి రావాలని దృఢ సంకల్పం ఉండాలని,పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయాలన్న తపన ఉండాలని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం యువతలో పెంపొందించుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.చార్మినార్ నియోజకవర్గం హరి బోలి డివిజన్ నుండి రాజేష్ గాయక్వాడ్ కు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ జాగృతి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తుందని, పదవీకాంక్షతో కాకుండా ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ప్రశ్నించే గొంతుకై యువత ముందు వరుసలో ఉండి పోరాడాలని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి యువతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు . రాకేష్(సోను భాయ్) తోపాటు హర్ష్ అస్థానా,కె. శ్రీకర్,శాహి భూషణ్ రాయి అస్థాసా, నిలే భూషణ్ రాయి అస్థానా, సచిన్ అస్థానా, ఓంకార్ నరేందర్, శ్రీవాస్తవ్ నరసింగ్, రాజు రూప్ సింగ్ , నిధిన్, సంతోష్, నవీన్, శ్రీకాంత్ గౌడ్,కు తెలంగాణ జాగృతి కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ తనకు ముఖ్యమని ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారాన్ని కోసం సైనికుల పోరాటం చేస్తున్నారని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు కవితక్క పోరాటానికి బయలుదేరారని తెలిపారు.సేవలు ఎక్కడ ఉన్నా ప్రశ్నించే తత్వం తనదని, కవితక్కతో సేవా కార్యక్రమాలో పాలుపంచుకోవాలని అదృష్టంగా భావిస్తున్నానని,జాగృతి పార్టీలో చేరామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జనరల్ సెక్రటరీ నవీనాచారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, చార్మినార్ నియోజకవర్గంలో ఇంచార్జ్ రాధాకృష్ణ, రాము యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హంటర్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

- 9 నెలల గర్భిణీ డాక్టర్ మృతి



**భారతీయ వెలుగు వరంగల్, జనవరి 27**
వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 నెలల గర్భిణీ అయిన డాక్టర్ మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న డాక్టర్ ను లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్?గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో హంటర్ రోడ్డులో వేగంగా వచ్చిన లారీ ఆమె ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ మమతను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు.డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత హృదయ విదారకంగా మారింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ ప్రమాదంపై వైద్య వర్గాలు,స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ,హంటర్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయడంతో పాటు రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బాలికలను ప్రోత్సహించాలి వారి ఎదుగుదలే సమాజానికి పురోగతి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ





**భారతీయ వెలుగు ప్రతినిధి: వరంగల్ న్యాయవిభాగం, జనవరి 27**
వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన కుమారి పొన్నం.శృతిని ప్రత్యేకంగా అభినందించిన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతిని జనవరి 26, గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారిచే అందుకోవడం అభినందనీయమని తెలిపారు. బాలికల హక్కులను కాపాడడంలో తన జ్ఞానాన్ని అందరికీ పంచాలని మరియు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అంతమొందించడానికి కేవలం రాతపూర్వకంగా కాకుండా నిజజీవితంలో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ లు పాల్గొన్నారు.

# నా భూమిని నాకు అప్పగించాలంటూ.. తహసిల్దార్ కార్యాలయం ముందు గద్దల కొమురయ్య నిరసన

- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా ఆర్గనైజర్ మండల కుమారస్వామి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- తమ భూమి తమకే అప్పగించాలంటూ అధికారులను ఆశ్రయించిన గద్దల కొమురయ్య కుటుంబ సభ్యులు






**భారతీయ వెలుగు స్టేషన్ఘన్పూర్, జనవరి 27**
నా భూమి నాకు అప్పగించాలని కోరుతూ.. మంగళవారం వేలేరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు గద్దల కొమరయ్య ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా ఆర్గనైజర్ మండల కుమారస్వామి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి నిరసన చేపట్టారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గద్దల కొమురయ్య కు 1981 సంవత్సరంలో కమ్మరిపేట రెవెన్యూ శివారులోని
807/ 12 అప్పటి ప్రభుత్వం ఒక ఎకరం 18 గుంటలు మంజూరు చేసి పట్టా ఇచ్చింది. ఆ భూమిని నమ్ముకుని జీవితాన్ని గడుపుతున్న కొమరయ్య అనారోగ్య రిత్య హాస్పిటల్లో ఉంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన జోడుముంతల చిన్న ఎల్లయ్య అనే అతను అక్రమంగా అక్రమించి తప్పుడు సాక్షాలతో రికార్డులో ఎక్కించుకున్నాడని గద్దల కొమరయ్య ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత మండల కార్యాలయం ఆర్డిఓ, కలెక్టర్, కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారి ఈరోజు వేలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టాడు. ఈ కార్యక్రమం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా
(టి యు సి ఐ ) జిల్లా ఆర్గనైజర్ మండల కుమార్ స్వామి నేతృత్వంలో జరగగా సామాజిక కార్యకర్త గురుమిల్ల రాజు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా గద్దల కొమురయ్య భూమిని మరో వ్యక్తి తప్పుడు సాక్షాలతో కాగితాలు సృష్టించి తన పేరుపై ఎక్కించుకోవడం దౌర్భాగ్యమని ఈ విషయంలో బాధితుడు కొమురయ్య గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయ చుట్టూ తిరుగుతూనే ఉన్నాడని అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం సోచనీయం మన్నారు అధికారులు స్పందించకపోతే అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నట్టు అవుతుందని భావిస్తున్నామన్నారు. తక్షణమే కొమురయ్య భూమిని తాసిల్దారు పరిశీలించి తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమి ఎలా ఆక్రమణకు గురైందో చూసి కొమురయ్య పేరు పై ఎక్కించి పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇదే కాకుండా అక్రమ దారుని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే కొమరయ్యకు మద్దతుగా ప్రజాసంఘాలను కూడగట్టి న్యాయ బద్ధంగా భవిష్యత్తు కార్చారాలను చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో దండ నరసింహారెడ్డి, బి వెంకన్న పీపా నాయక్, గూటం సాంబయ్య, బాధిత కుటుంబ సభ్యులు లక్ష్మి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 27**
నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవాకాశాలు గల మాంటెస్సోరి, ప్రీ - ప్రైమరీ, నర్సరీ టీచర్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. శిక్షణ కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కోర్సులకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాల్లోని ఇంటర్ పాస్, డిగ్రీ, పీజీ విద్యార్థినిలు, మహిళలు ఎవరైనా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.
దరఖాస్తుదారులు ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్మెంట్ ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సు, మాంటెస్సోరి టీచర్ ట్రైనింగ్ కోర్సు, నర్సరీ టీచర్ ట్రైనింగ్ మరియు కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ కోర్సులలో ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్ లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సంస్థచే సర్టిఫికేట్ ను అందజేస్తారు.
శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్తులకు మాంటెస్సోరి, ప్రీ-ప్రైమరీ, నర్సరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్ధులకు ప్రైవేట్ ప్రీ-స్కూల్స్, ప్లే స్కూల్స్, ఇంటర్నేషనల్ ప్రీ-స్కూల్స్ లలో మాంటెస్సోరి , ప్రీ-ప్రైమరీ నర్సరీ టీచర్లు గా ఉపాధి అవకాశాలు కలవు. కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్తులకు ప్రైవేట్ స్కూల్స్ లలో కంప్యూటర్ టీచర్లు గా ఉపాధి అవకాశాలు కలవు.
భారతదేశంలో ప్రీ-స్కూల్ ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది, ఎందుకంటే ప్రీ-స్కూల్ విద్యలో పెరుగుతున్న పెట్టుబడి మరియు ఆవిష్కరణల కారణంగా, 2030 నాటికి 2 మిలియన్ల ప్రీ-స్కూల్ ఉద్యోగాలు అంచనా వేయబడ్డాయి. నాణ్యమైన విద్య, సాంకేతిక ఏకీకరణ మరియు ఫ్రాంచైజ్ నమూనాలు ఈ వృద్ధికి కీలకమైనవి, ముఖ్యంగా ప్రధాన నగరాలు, జిల్లాలు మరియు ప్రధాన పట్టణాలలో కూడా మహిళలకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయిఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050.

# సమాజ అభివృద్ధికి రసాయనశాస్త్ర పరిశోధనలు దోహదం

- సీఎస్ఆర్ - ఐఐసీటి హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 27**
రసాయన శాస్త్రంలో పరిశోధనలు సమాజ అభివృద్ధికి, పరిశ్రమల అవసరాలకు ఎందో దోహదపడతాయని సీఎస్ ఐఆర్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్-ఐఐసీటి) హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్.డి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో రసాయన శాస్త్రం, ఫోరెన్సిక్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'సమాజంలో రసాయన శాస్త్రం పాత్ర-మా పరిశోధనా బృందం నుండి కొన్ని కేస్ స్టడీలు' అనే అంశంపై సదస్సు జరిగింది. డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ తన పరిశోధనా బృందం నుండి ఎంపిక చేసిన కేస్ స్టడీల ద్వారా సమాజంలోని వివిధ సమస్యలకు రసాయన శాస్త్రం ఎలా ఆచరణాత్మక పరిష్కారాలు అందిస్తుందో వివరించారు. ఆరోగ్య సంరక్షణ, స్థిరత్వం, సాంకేతిక అభివృద్ధి రంగాల్లో రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీఎస్సీ, ఎంఎస్సీ రసాయన శాస్త్ర విద్యార్థులు పాల్గొని వాస్తవ పరిశోధన అనుభావాలపై విలువైన అవగాహనను పొందారు. ఈ సదస్సు విద్యార్థుల్లో అనువర్తిత రసాయన శాస్త్రంపై అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిశోధన ఆధారిత వృత్తుల పట్ల ఆసక్తిని కలిగించింది. ఈ సందర్భంగా ఆర్బీవీఆర్ఆర్ మహిళా కళాశాల- సీఎస్ఐఆర్, ఐఐసీటీ హైదరాబాద్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో సంయుక్త పరిశోధనలు, అకడమిక్ సహకారం మరింత విస్తరించనుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుత దేవి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి. సుదర్శన్ రెడ్డి, రసాయన శాస్త్రం, ఫోరెన్సిక్ హెచ్డి డాక్టర్ వి.జీవనజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు

- మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ ఒకరికి ఒకరోజు, మరొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష
- మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 03 గురికి 30,000/- వేల జరిమానా
- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (05) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 25,000/-
- మొత్తం జరిమానా 55,000/- డబ్బులు
- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి




**గజ్వేల్ జనవరి 27,భారతీయ వెలుగు**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి,సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 05 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి 03 గురికి 30,000/- రూపాయల జరిమానా, మరో ఇద్దరికి జైలు శిక్ష విధించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (05) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 25,000/- ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు,
డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు రద్దు చేసి జిహెచ్ఎంసిలో విలీనం చేయాలి

- ఎనిమిది రోజుల దీక్షలో ఎమ్మెల్యే గణేష్ కు సంఘీభావం తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 27: భారతీయ వెలుగు**
కంటోన్మెంట్ బోర్డును రద్దు చేసి జిహెచ్ఎంసిలో విలీనం చేయాలన్న డిమాండ్ తో గత ఎనిమిది రోజులుగా దీక్ష చేపట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షకు సంఘీభావంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని, దీక్షను ప్రశంసించారు.
ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ...కంటోన్మెంట్ ప్రాంతంలో నాలుగు లక్షలకుపైగా ప్రజలు నివసిస్తున్నారని, వారి మనోభావాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని కోరారు. ప్రజాపాలనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కంటోన్మెంట్ ప్రజలకు పూర్తిస్థాయిలో చేరాలంటే కంటోన్మెంట్ బోర్డును రద్దు చేసి జిహెచ్ఎంసిలో విలీనం చేయడం అత్యవసరమన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, కేంద్ర ప్రభుత్వంతో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని, కంటోన్మెంట్ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ బోర్డును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నగరానికి దూరంగా ఉన్న కంటోన్మెంట్ ప్రాంతం ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఒక కీలక భాగంగా మారిందని, సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకొని జిహెచ్ఎంసిలో విలీనానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, అంజి, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్టలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

- టిఫిన్ సెంటర్ ముందు అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయిన వృద్ధుడు

**జగద్గిరిగుట్ట, జనవరి 27 భారతీయ వెలుగు**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ బస్ స్టాప్ సమీపంలో మంగళవారం ఉదయం ఓ గుర్తు తెలియని వృద్ధుడు అకస్మాత్తుగా మృతి చెందాడు. స్థానికంగా టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న మహమ్మద్ ఇమాద్ యూసఫ్ తెలిపిన వివరాల ప్రకారం,26.01.2026 సోమవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో టిఫిన్ సెంటర్ ముందు నిలబడి ఉన్న వృద్ధుడు ఒక్కసారిగా స్పృహ తప్పి కుప్పకూలిపోయాడు.
ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అతని వద్దకు చేరుకుని పరిశీలించగా, ఎటువంటి కదలికలు లేకపోవడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది వృద్ధుడిని పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం డయల్ --100కు సమాచారం ఇవ్వడంతో జగద్గిరిగుట్ట పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.
మృతి చెందిన వృద్ధుడి వయస్సు సుమారు 65 నుంచి 70 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు, అతను గత కొంతకాలంగా శ్రీనివాస్ నగర్ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ



జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. మృతదేహం వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లభించలేదని పోలీసులు తెలిపారు.
ఆ వృద్ధుడు నీలి రంగు స్వెటర్, తెలుపు రంగు షర్ట్, నీలి రంగు లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.
అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.
ప్రాథమిక విచారణలో వృద్ధాప్యం లేదా అనారోగ్య కారణాల వల్లే మృతి జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# శాంతి, సేవ, సద్గుణాల ప్రచారమే బ్రహ్మకుమారీస్ లక్ష్యం : బిఆర్ఎస్ ఎల్పీ విప్

- బాలానగర్ సాయి నగర్ లో 'విశ్వ శాంతి భవనం' ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పీ విప్



**కుత్బుల్లాపూర్, జనవరి (భారతీయ వెలుగు):**
శాంతి, సేవాభావం, సద్గుణాల ప్రచారమే బ్రహ్మకుమారీస్ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన "విశ్వ శాంతి భవనం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ రూరల్ వింగ్ వైస్ చైర్మన్ డాక్టర్ బి.కె.రాజు భైజీ తో కలిసి నూతన భవనంతో పాటు ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చైతన్యం, మానవ విలువలు, శాంతి సందేశాన్ని సమాజానికి విస్తృతంగా చేరవేయాలనే సదుద్దేశంతో ఈ భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ గత అనేక దశాబ్దాలుగా ఆత్మచింతన, ధ్యానం, సేవాభావం, నైతిక విలువలను పెంపొందిస్తూ సమాజంలో శాంతి, సౌహార్దాలను బలోపేతం చేస్తోందని కొనియాడారు. 'విశ్వ శాంతి భవనం' ద్వారా యువత, మహిళలు, సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక అవగాహన పెరిగి, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు నైతిక జీవన విధానం పట్ల ప్రేరణ లభిస్తుందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజానికి దిశానిర్దేశం చేసే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ మహత్తర సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహకులు, సేవాదారులు, భక్తులకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బ్రహ్మకుమారీస్ ఇంచార్జి బి.కె.సరోజినీ, బి.కె.జ్యోతి, బి.కె.మంజు, బి.కె.మాధవి, బి.కె.సత్యనారాయణ, బి.కె.సుధాకర్, బి.కె.నాందేవ్, నాయకులు వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ షూటింగ్ వేదికపై తెలంగాణ సత్తా చాటిన మోర్ నాథనియల్ -- స్వర్ణ పతకంతో చరిత్ర

**భారతీయ వెలుగు గోవా, 2026:**
జాతీయ షూటింగ్ వేదికపై తెలంగాణ క్రీడా సత్తాను మరోసారి ప్రపంచానికి చాటుతూ, మోర్ నాథనియల్ గోవాలో నిర్వహించిన 12వ జాతీయ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఉ పిస్టల్ ఛాంపియన్ షిప్--2026లో మెన్స్ ఓపెన్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించారు. దేశవ్యాప్తంగా వచ్చిన అగ్రశ్రేణి షూటర్లతో జరిగిన ఉత్కంఠభరిత పోటీల్లో అసాధారణ ఏకాగ్రత, ఖచ్చితమైన లక్ష్యసాధనతో నాథనియల్ ప్రత్యర్థులను మట్టికరిపించారు. ఈ విజయం ఆయన సంవత్సరాల కఠిన సాధన, క్రమశిక్షణ, అచంచల సంకల్పానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.
తెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్ తరపున పోటీల్లో పాల్గొన్న మోర్ నాథనియల్ కు రాష్ట్ర కార్యదర్శి డా. పి.



భువనేశ్వరి , శైలేంద్ర , అలాగే ప్రఖ్యాత కోచ్ మిస్టర్ సంతోష్ రాథోడ్ సమర్థ నాయకత్వం, మార్గదర్శకత్వం అందించారు. రాష్ట్రంలో షూటింగ్ క్రీడకు బలమైన పునాదులు వేయడంలో వారి కృషి ప్రశంసనీయమని క్రీడా వర్గాలు కొనియాడుతున్నాయి.



జాతీయ స్థాయిలో కనబరిచిన ఈ అద్భుత ప్రదర్శనకు గాను, మోర్ నాథనియల్ కు త్వరలో థాయ్ లాండ్ రాజధాని బ్యాంకాక్ లో జరగనున్న అంతర్జాతీయ షూటింగ్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది. ఇది తెలంగాణ క్రీడా చరిత్రలో మరో స్వర్ణ



అధ్యాయంగా నిలిచింది.
తెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్ ప్రతినిధులు మోర్ నాథనియల్ ను ఘనంగా అభినందిస్తూ, అంతర్జాతీయ వేదికపై కూడా భారత త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఎగరవేయాలని ఆకాంక్షించారు.

# డి.ఆర్.ఓ.గణేష్ కు సమ్మె నోటీస్ ఇచ్చిన సిపిఐ

- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి -
- హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ కార్మికులకు పిలుపులి



**హనుమకొండ జిల్లాప్రతినిధి జనవరి27 భారతీయ వెలుగు**
హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యం లో 12 ఫిబ్రవరి 2026 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నాను నిర్వహిస్తున్నామని సందర్భంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ (డి.ఆర్.ఓ) వై.వి గణేష్ కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ..
వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు సామాన్యుల భూములను స్వాధీనం చేసుకునేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేశా రని,ఫలితంగా కేంద్రం ప్రభుత్వం వెనక్కితగ్గాల్సి వచ్చిం దని, రైతులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సి వచ్చిం దని గుర్తుచేశారు. విత్తన, విద్యుత్ సవరణ బిల్లులు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను మార్చి, గాంధీ పేరును మార్చి వివిజి రాంజి చట్టం 2025 తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ / ప్రధాన కార్యదర్శి ధర్ముల రామ్మూర్తి జక్కు రాజు గౌడ్ వారిద్దరు మాట్లాడుతూ .. అనేక పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను సంపూర్ణంగా రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను కేంద్రం కాలరాస్తోందని విమర్శించారు. బ్రిటీష్ ప్రభుత్వంలో కార్మికులు అనేక ఉద్యమాలు చేసి 1923 లోనే ప్రమాద నష్టపరిహార చట్టం సాధించుకున్నారని, ఈ చట్టం ఇప్పటికీ అమలవుతున్న చట్టాలలో ఒక్కటిగా ఉన్నదన్నారు. బి.జె.పి పాలనలో ప్రజల ఆర్థిక వ్యవస్థ దిగజారుతోందని, నిరుద్యోగం పెరుగుతోందని, సామాన్య ప్రజాస్వామ్య హక్కులపై దాడులు జరుగుతున్నాయని, విద్వేషపూరిత ప్రచారాల నేపథ్యంలో సంఘాలను ఏర్పటుచేసుకునే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. సమ్మె, నిరస నలు తెలియజేసే హక్కును కూడా బి.జె.పి. ప్రభుత్వం అణచివేస్తుందని విమర్శించారు. ఆదానీ, అంబానీలకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని లేదా కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బీ.కే ఎం.యు. జిల్లా అధ్యక్షులు మునగాల బిక్షపతి, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్ రసమల్ల కుమార్, వెంకటేష్, రసమల్ల దీన మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి:కల్వకుంట్ల కవిత

- అధికారం ఉన్నా లేకున్నా సేవ చేయాలన్న తపన ఉండాలి
- నేటి రాజకీయాల్లో యువత సరైన మార్గం ఎంచుకోవాలి

**హైదరాబాద్ ప్రతినిధి జనవరి 27 భారతీయ వెలుగు**



నేటి యువత రాజకీయాల్లోకి రావాలని దృఢ సంకల్పం ఉండాలని,పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయాలన్న తపన ఉండాలని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం యువతలో పెంపొందించుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.చార్మినార్ నియోజకవర్గం హరి బోలి డివిజన్ నుండి రాజేష్ గాయక్వాడ్ కు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ జాగృతి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తుందని, పదవీకాంక్షతో కాకుండా ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ప్రశ్నించే గొంతుకై యువత ముందు వరుసలో ఉండి పోరాడాలని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి యువతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు . రాకేష్(సోను భాయ్) తోపాటు హర్ష్ అస్థానా,కె. శ్రీకర్,శాహి భూషణ్ రాయి అస్థానా, నిలే భూషణ్ రాయి అస్థానా, సచిన్ అస్థానా, ఓంకార్ నరేందర్, శ్రీవాస్తవ్ నరసింగ్, రాజు రూప్ సింగ్ , నిధిన్, సంతోష్, నవీన్, శ్రీకాంత్ గౌడ్,కు తెలంగాణ జాగృతి కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ తనకు ముఖ్యమని ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారాన్ని కోసం సైనికుల పోరాటం చేస్తున్నారని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు కవితక్క పోరాటానికి బయలుదేరారని తెలిపారు.సేవలు ఎక్కడ ఉన్నా ప్రశ్నించే తత్వం తనదని, కవితక్కతో సేవా కార్యక్రమాలో పాలుపంచుకోవాలని అదృష్టంగా భావిస్తున్నానని,జాగృతి పార్టీలో చేరామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జనరల్ సెక్రటరీ నవీనాచారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, చార్మినార్ నియోజకవర్గంలో ఇంచార్జ్ రాధాకృష్ణ, రాము యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

**నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితుకలు పరిహారం**
**సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు**

యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131